చట్టం

సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

నిజామాబాద్
శనివారం
01.11.2025

సంపుటి : 16 సంచిక: 34
పేజీలు: 8 వెల: రూ.5

ఎడిటర్ : సిరిగాద ప్రసాద్

దబాంగ్ ఢిల్లీదే పీకేఎల్ టైటిల్..

ప్రో కబడ్డీ లీగ్ (పీకేఎల్) 12వ సీజన్ టైటిల్‌ను దబాంగ్ ఢిల్లీ కైవసం చేసుకుంది. శుక్రవారం ఇక్కడి త్యాగరాజ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఫైనల్‌లో ఢిల్లీ.. 31-28తో పూణేను ఓడించి తమ కెరీర్‌లో రెండో టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఆట ఆరంభం నుంచే ప్రత్యర్థిపై ఆధిక్యంలో కొనసాగిన ఢిల్లీ.. ఫస్టాఫ్‌లోనే 20-14తో నిలిచి గెలుపు దిశగా సాగింది. సెకండాఫ్ మొదలయ్యాక ఒకదశలో పూణే పుంజుకుని 28-30తో పోరు రసవత్తరంగా మారినా ఆఖర్లో ఢిల్లీ అద్భుతమైన డిఫెన్స్‌తో మ్యాచ్‌ను ముగించింది. ఢిల్లీ తరపున నీరజ్ నర్వాల్ 9 పాయింట్లతో ఆ జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. సీజన్ ఆసాంతం రాణించిన నవ్‌దీప్ బెస్ట్ డిఫెండర్‌గా ఎంపికవగా అయాన్ (పాట్నా) బెస్ట్ రైడర్ అవార్డు గెలుచుకున్నాడు. ఢిల్లీకే చెందిన ఫజెల్ ఈ సీజన్‌లో మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్‌గా నిలిచాడు. విజేతలుగా నిలిచిన ఢిల్లీ జట్టుకు రూ. 3 కోట్ల ప్రైజ్‌మనీ దక్కింది.

రూ.1,031 కోట్ల బకాయిలు క్లియర్

- ఉద్యోగుల బకాయిలను ఆర్థిక శాఖ క్లియర్ చేసింది
- డిప్యూటీ సీఎం భట్టి ఆదేశాల మేరకు నిర్ణయం
- ఉద్యోగుల బకాయిలు రూ.712 కోట్లు
- రూ.10 లక్షల లోపు పెండింగ్ బిల్లులు
- ఆర్ అండ్ బికి సంబంధించి రూ.320 కోట్లు
- పాఠశాలల బకాయిలపై కీలక నిర్ణయం

చట్టం, స్టేట్ బ్యూరో:

తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు అక్టోబర్ నెలకు సంబంధించిన ఉద్యోగుల బకాయిలను ఆర్థిక శాఖ క్లియర్ చేసింది. ఉద్యోగుల బకాయిలతో పాటు ఆర్ అండ్ బీ శాఖకు సంబంధించిన పెండింగ్ బిల్లులను క్లియర్ చేసినట్లు ఆర్థిక శాఖ అధికారులు ప్రకటించారు. ఈ మేరకు సుమారు రూ.1,031 కోట్లను విడుదల చేసినట్లు వెల్లడించారు. శుక్రవారం ఉదయం ప్రజా భవన్ లో ఆర్థిక శాఖ అధికారులతో డిప్యూటీ సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ కు ఆదేశాలు జారీ చేశారు.గత ప్రభుత్వ కాలం నుంచి పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల బకాయిలను దశలవారీగా ప్రతినెలా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క క్లియర్ చేస్తూ వస్తున్నారు. అందులో భాగంగా అక్టోబర్ మాసానికి సంబంధించి ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు రూ.712 కోట్లను ఆర్థిక శాఖ అధికారులు విడుదల చేశారు. అదేవిధంగా రూ.10 లక్షల లోపు పెండింగ్ లో ఉన్న బిల్లులను క్లియర్ చేయాలని ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖకు సంబంధించి 46,956 బిల్లుల తాలూకు రూ.320 కోట్లను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశం మేరకు అధికారులు విడుదల చేశారు.రోడ్లు-భవనాల శాఖకు చెందిన రూ.10 లక్షల లోపు విలువగల 3,610 బిల్లులకు సంబంధించిన రూ.95 కోట్లను ఆర్థిక శాఖ అధికారులు విడుదల చేశారు. అదే విధంగా పంచాయతీరాజ్, గ్రామీణ స్థానిక సంస్థలకు సంబంధించిన 43,364 బిల్లులకు సంబంధించి రూ. 225 కోట్ల రూపాయలను సైతం విడుదల చేశారు. రాష్ట్రంలో గురుకులాలు, కేజీబీవీ పాఠశాలల, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ బకాయిలపై రాష్ట్రప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మొత్తం బకాయిలను వెంటనే క్లియర్ చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. ప్రజాభవన్ లో ఆర్థిక శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో గిరిజన సంక్షేమ నివాస పాఠశాలలు, గిరిజన, జనరల్ గురుకులాలు, కేజీబీవీ పాఠశాలలు విద్యార్థుల భోజన ఛార్జీలు, అద్దె చార్జీలు, కాస్మొటిక్ చార్జీలకు సంబంధించిన పెండింగ్ బిల్లులపై చర్చించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకూడదని అన్ని రకాల బిల్లులు సుమారు రూ.92 కోట్లు వెనువెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశించారు.

ప్రజా ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తూచా తప్పక పాటించాలని, మెనూ పాటిస్తున్నారా లేదా, వసతి సౌకర్యాలు, బోధనలు నాణ్యత వంటి విషయాలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు అధికారులు నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ప్రభుత్వ గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలు, కేజీబీవీలను సందర్శించాలని డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖమంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచించారు. డిప్యూటీ సీఎం ఆదేశంతో ఆయా పాఠశాలల బిల్లులన్నీ తక్షణం క్లియర్ అయ్యేలా అధికారులు చర్యలు ప్రారంభించారు. ప్రజాప్రభుత్వం విద్యకు పెద్ద పీట వేస్తోంది.

మావోల వద్ద 400 కేజీల బంగారం?

కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఆపరేషన్ కగార్
ముఖ్య మావోయిస్టు నేతలు లొంగిపోతున్నారు
ఈ క్రమంలో అనుమానాలు తెర మీదకు వస్తున్నాయి
ఇన్నాళ్లు మావోయిస్టులు సేకరించిన నగదు ఎక్కడ
దంపుల మాటేమిటి అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి
దాదాపు 400 కేజీల బంగారం ఉన్నట్లు కథనాలు
రూ.400 కోట్ల నిధులు ఉంటాయని అంచనా

చట్టం, స్టేట్ బ్యూరో:

ఆపరేషన్ కగార్ వల్ల ముఖ్య మావోయిస్టు నేతల నుంచి సాధారణ దళ సభ్యుల వరకు చాలా మంది లొంగి పోతున్నారు. ప్రస్తుతం దేశంలో మావోయిస్టుల సంఖ్య తగ్గుతున్న తరుణంలో అనేక ప్రశ్నలు, అనుమానాలు తెర మీదకు వస్తున్నాయి. వాటిల్లో ముఖ్యమైనవి ఇన్నాళ్లు మావోయిస్టులు సేకరించిన కోట్ల రూపాయల నగదు , ఆస్తులు ఎక్కడ.. ఎవరి ఆధీనంలో ఉన్నాయి.. దంపుల మాటేమిటి అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. వీటితో పాటు మరో ఆసక్తికర వార్త తెగ ప్రచారం అవుతోంది. అది ఏంటంటే.. మావోయిస్టులు సేకరించిన వందల కోట్ల రూపాయల నగదును కరోనా సమయంలో బంగారం రూపంలోకి మార్చారని నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. మావోల వద్ద దాదాపు 400 కేజీల బంగారం ఉన్నట్లు కథనాలు వస్తున్నాయి. మరి ఇదంతా ఎక్కడ ఉంది.. ఎలా భద్రపరిచారు అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఇది నిజమో కాదో కూడా పూర్తి వివరాలను ప్రభుత్వం తెలిజేయాల్సి ఉంది. గతంలో మావోలు రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాక ఒడిశా, మహారాష్ట్ర, ఝార్ఖండ్, ఛత్తీస్‌గఢ్‌లోని కాంట్రాక్టర్లు, వ్యాపారవేత్తల నుంచి భారీ స్థాయిలోపార్టీ ఫండ్ వసూలు చేశారు. ఆ మొత్తాన్ని కేంద్ర కమిటీకి పంపిస్తుంటారు. అలానే మావోయిస్టు పార్టీకి నిధుల సేకరించేందుకు గాను పెద్ద స్థాయిలో నెట్ వర్క్ ఉందన్న విషయం జాతీయ విచారణ సంస్థ(ఎన్ఐఏ) దర్యాప్తులో వెలుగు చూసింది. ఇప్పుడు మావోయిస్టులకు నిధులు అందకుండా పూర్తి స్థాయిలో కట్టడి చేసినా సరే వారి వద్ద ఉన్న నిధులతో మరో ఐదారు సంవత్సరాలు పార్టీని నడపొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. కానీ అప్పటి వరకు మావోలు బతికి ఉండే అవకాశం లేక.. వరుసగా లొంగిపోతున్నారు.

ఏ శాఖ ఇచ్చినా ఓకే

- నాపై వచ్చినవన్నీ ఆరోపణలే
- నా గురించి కిషన్ రెడ్డికి అసలే తెల్వదు: మంత్రి అజారుద్దీన్
- అట్టహాసంగా ప్రమాణస్వీకార కార్యక్రమం.. గవర్నర్, సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరు

చట్టం, స్టేట్ బ్యూరో:

మంత్రిగా తనకు అవకాశం దక్కినందుకు చాలా సంతోషంగా ఉందని అజారుద్దీన్ అన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ అధిష్ఠానానికి, సీఎం రేవంత్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అజారుద్దీన్ తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లోని దర్బార్ హాలులో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆయనతో మంత్రిగా ప్రమాణస్వీకారం చేయించారు. అల్లా పేరు మీద అజారుద్దీన్ ప్రమాణం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఈ కార్యక్రమం నిరాడంబరంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డితో పాటు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఇతర కేబినెట్ సహచరులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్ తదితరులు పాల్గొన్నారు. మంత్రివర్గంలో అజారుద్దీన్ చేరికతో తెలంగాణ కేబినెట్ మంత్రుల సంఖ్య 16కి చేరింది. అయినా తెలంగాణ కేబినెట్‌లో ఇంకా 2 బెర్తులు ఖాళీగా ఉన్నాయి.

ఏ శాఖ ఇచ్చినా ఇబ్బంది లేదు..

మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం మీడియాతో అజారుద్దీన్ మాట్లాడారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు తనపై చేస్తున్న విమర్శలపై స్పందించారు. తనపై వచ్చినవన్నీ ఆరోపణలు మాత్రమేనని, బీజేపీ, బీఆర్ఎస్ నేతల విమర్శలు సరైనవి కావని మండిపడ్డారు. తన గురించి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి పూర్తిస్థాయి అవగాహన లేదని విమర్శించారు. తనపై ఉన్న ఒక్క కేసులోనూ నేరం రుజువు కాలేదని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మంత్రిగా తనకు అవకాశం కల్పించారు.. తనకు ఏ శాఖ ఇచ్చినా ఇబ్బంది లేదని అజారుద్దీన్ స్పష్టం చేశారు.

కన్నీళ్లే మిగిలాయ్..!

సమీక్షా సమావేశంలో పాల్గొన్న మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లాల అధికారులుహనుమకొండ: రాష్ట్రంలో భారీ వర్షా లతో జరిగిన పంటలు, ఆస్తి, ప్రాణ నష్టాలపై క్షేత్రస్థాయిలో అధికారులతో జిల్లాల కలెక్టర్లు సమీక్ష నిర్వహించి ఆ నివేదికలను ప్రభుత్వానికి త్వరగా అందజేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశపు హాల్ లో భారీ వర్షా లతో జరిగిన పంట, ఆస్తి, ప్రాణ నష్టాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీలు, మేయర్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో కలసి రాష్ట్రస్థాయి అధికారులు, జిల్లాల కలెక్టర్లు, జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ భారీ వర్షా లతో జరిగిన పంట,ఆస్తి,ప్రాణ నష్టాలపై జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి నివేదికను అందజేయాలన్నారు.

- ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలి
- వరద ముంపు సమస్యల శాశ్వత పరిష్కారానికి సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలి
- హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో రాష్ట్ర అధికారులు, జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- భారీ వర్షా లతో పంటలు, ప్రాణ, ఆస్తి నష్టాలపై రాష్ట్ర అధికారులు, జిల్లాల కలెక్టర్లతో సీఎం సమీక్షా సమావేశం

చట్టం:

భారీ వర్షాలతో జరిగిన నష్టం పై ఆయా జిల్లాల కలెక్టర్లు స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం తీసుకోవాలని సూచించారు. పంట ఆస్తి ప్రాణ నష్టాలపై నిర్దిష్ట నమూనాలో అంచనా వేసి నివేదికను అందజేయాలన్నారు. తుఫాన్ ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రధానంగా 12 జిల్లాల్లో అధిక నష్టం వాటిల్లిందన్నారు. ఆయా జిల్లాల్లో కలెక్టర్లు క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా పర్యటించి జరిగిన నష్టం పై నివేదికలు సిద్ధం చేయలన్నారు. వివిధ శాఖల అధికారుల మధ్య సమన్వయ లోపం ఉండొద్దన్నారు. రెవెన్యూ, వ్యవసాయ, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రాణ నష్టం, పంట నష్టం, పశు సంపద, అన్ని శాఖలకు సంబంధించి ఇన్ఫ్రాస్ట్రక్చర్ నష్టానికి సంబంధించి నివేదికలు సమర్పించాలన్నారు. ఇందుకు ప్రజాప్రతినిధుల సహకారం కూడా తీసుకోలన్నారు. ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాలకు సంబంధించి కలెక్టర్లకు రిపోర్ట్ అందజేయాలన్నారు. తుఫాను ప్రభావంతో 12 జిల్లాల్లో తీవ్ర నష్టం జరిగిందని,కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులను .కేంద్రం నుంచి రావాల్సిన నిధులను రాబట్టుకోవడంలో అలసత్వం వద్దని,కేంద్రం నుంచి రాబట్టుకోవాల్సిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం రాబట్టుకుంటుందన్నారు. తాత్కాలిక పరిష్కారం కాకుండా శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. అధికారుల మధ్య ఏర్పడిన సమన్వయ లోపంతో సమస్యలు పెరుగుతున్నాయని, అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. నాలాల కబ్జాలను తొలగించాల్సిందే.. ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. పది మంది కోసం పదివేలమందికి నష్టం జరుగుతుంటే ఉపేక్షించొద్దన్నారు. దీనిపై అధికారులు స్పష్టమైన నిర్ణయంతో ముందుకు వెళ్లాల్సిందేనని స్పష్టం చేశారు. వరదలు తగ్గిన నేపథ్యంలో శానిటేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని, వరదల్లో ప్రాణ నష్టం జరిగినచోట రూ. 5 లక్షలు పరిహారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఇందుకు సంబధించిన వివరాలు సేకరించాలన్నారు. పంటనష్టం, పశు సంపద నష్టపోయిన చోట వారికి పరిహారం అందించాలని, ఇసుక మేటలు పేరుకున్న రైతులను ఆదుకునేందుకు అంచనాలు వేయాలన్నారు.ఇండ్లు

మునిగిన వారికి ప్రతీ ఇంటికి రూ.15 వేలు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఇండ్లు కోల్పోయి నిరాశ్రయులైన వారిని గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని, మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.స్మార్ట్ సిటీలో చేయాల్సిన పనులపై ప్రత్యేక నివేదిక తయారు చేయాలని,ఎక్కడా పనులు ఆపే ప్రసక్తి ఉండొద్దన్నారు. క్షేత్రస్థాయిలో ఒక కోఆర్డినేషన్ కమిటీ వేసుకుని పనిచేయాలని, వాతావరణ మార్పులతో క్లౌడ్ బరస్ట్ అనేది నిత్యకృత్యమైందని, దీనికి శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు.

అధికారులు నిర్లక్ష్యం వదలి క్షేత్రస్థాయికి వెళ్లాలని ఆదేశించారు.

రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారీ వర్షాలతో జిల్లాల్లో జరిగిన పంట, ఆస్తి, ప్రాణ నష్టాలపై సమగ్ర నివేదికలను వీలైనంత త్వరగా జిల్లాల కలెక్టర్లు అందజేయాలన్నారు.రాష్ట్రంలో ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా ఆదుకోవాలనేది ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. వరదలతో జరిగిన పంట, ఆస్తి, ప్రాణ నష్టాలపై నిబంధనలను మేరకు నిర్ణీత నమూనాలో వివరాల నివేదికను అందజేయాలని కలెక్టర్లను ఆదేశించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తుఫాను కారణంగా సంభవించిన భారీ వర్షంతో జిల్లాలో జరిగిన పంట, ఆస్తి ప్రాణ నష్టాల గురించి ముఖ్యమంత్రి, మంత్రులకు వివరించారు. జిల్లాలో 229.6ఎంఎం వర్షపాతం కురిసిందని దీంతో వరి పంటతోపాటు పత్తి, మొక్కజొన్న తదితర ప్రధాన పంటలు భారీ వర్షానికి దెబ్బతిన్నాయని తెలియజేశారు. వరదలతో ముగ్గురు మృతి చెందారని, పశు సంపద 10072 నష్టం జరిగిందని, వరి పంట 33 348 ఎకరాలు, పత్తి 750 ఎకరాలు,మొక్కజొన్నా 650 ఎకరాల్లో పంట దెబ్బతిన్నాయని అన్నారు. పలుచోట్ల ఇండ్లకు నష్టం జరిగిందన్నారు. భారీ వర్షం కారణంగా రోడ్లు దెబ్బతిన్నాయన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో నీట మునిగిన ఇండ్లు, విద్యాసంస్థల నుండి ప్రజలు విద్యార్థులను సురక్షితంగా పునరావాస కేంద్రాలు, ఇతర విద్యాసంస్థలకు తరలించినట్లు తెలియజేశారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ కురిసిన భారీ వర్షాల వల్ల జిల్లాలో జరిగిన నష్టం గురించి ముఖ్యమంత్రి, మంత్రులకు వివరించారు. పర్వతగిరి, వర్ధన్నపేట మండలాల్లో

378, 318 మిల్లి మీటర్ల వర్షం కురిసింది అని వరంగల్ పట్టణంలోని ఖిలా వరంగల్, వరంగల్ మండలాల్లో 368, 271 మిల్లీమీటర్ల భారీ వర్షం కురిసిందన్నారు.78 ప్రాంతాలు గ్రేటర్ వరంగల్ పరిధిలోని వరంగల్ జిల్లాకు సంబంధించిన 35 ప్రాంతాలు, జలామయమయ్యాయని, 8 పునరావాస కేంద్రాలకు 1170 బాధితులకు తలలించామని జరిగిందన్నారు. జిల్లాలో 58,730 ఎకరాల్లో వరి, 16,420 ఎకరాల్లో పత్తి, 30 ఎకరాల్లో మొక్కజొన్న, 643 ఎకరాల్లో ఉద్యానవన పంటలకు పూర్తిగా నష్టం వాటిలిందని,జిడబ్ల్యూ ఎంసీ ప్రాంతాల్లో నష్టం, జిల్లాలో పంట నష్టం మొత్తం కలిపి 573. 07 కోట్ల రూపాయల నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా వేయడం జరిగిందన్నారు . భారీ వర్షాల వల్ల ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోయారని, 102 గొర్రెలు, 200 లైఫ్ స్టాక్ నష్టం జరిగిందని, ఒక ఇల్లు పూర్తిగా 66 ఇండ్లు పాక్షికంగా నష్టం వాటిలిందన్నారు.

రన్ ఫర్ యూనిటీ

- ఆర్మూర్ పోలీసుల ఆధ్వర్యంలో 2 కే రన్

చట్టం ఆర్మూర్: ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మామిడిపల్లి చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ఆర్మూర్ పోలీసులు స్టేషన్ హౌస్ ఆఫీసర్ సిఐపి సత్యనారాయణ గౌడ్, ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రీయ ఏక్తా దివాస్ 2025 రన్ ఫర్ యూనిటీ 2కె రన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్మూర్ ఎసిపి వెంకటేశ్వర రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ దేశ హోం మినిస్టర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా రాష్ట్రీయ ఏక్తా దివాస్ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు దానిలో భాగంగానే ఈరోజు రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని ఆర్మూర్ లో నిర్వహించామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు స్వచ్ఛందంగా వచ్చి పాల్గొనడం చాలా బాగుంది అన్నారు. దేశంలోని వివిధ సంస్థానాలు స్వయం ప్రతిపత్తి కలిగి ఉన్న వాటిని ఒకతాటిపైకి తీసుకువచ్చిన సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశమంతా ఒకటే అనే భావనను కల్పించిన కాబట్టి రాష్ట్రీయ ఏక్తా దివాస్ కార్యక్రమం ఆయన పేరుపై నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల విద్యార్థులు, ఎస్సై అప్పారావు, ఏఎస్ఐ రాందాస్, పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

చట్టం కథనానికి స్పందన

- జహీరాబాదులో డాగ్ క్యాచింగ్ సిబ్బంది వీధి కుక్కలను పట్టివేత
- ఇకా శునకాల నుండి ప్రజలకు విముక్తి
- ప్రజలు మున్సిపల్ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు

చట్టం న్యూస్ జహీరాబాద్: మున్సిపల్ పట్టణ పరిధిలోని పలు వీధుల్లో, కాలనీల్లో, జహీరాబాద్ లో వీధికుక్కల స్వైరవిహారం అనే శీర్షికతో వచ్చిన కథనానికి అధికారులు వెంటనే స్పందించి తగు ఏర్పాట్లు చేసి డాగ్ క్యాచింగ్ సిబ్బంది రప్పించి వీధి కుక్కలను పట్టివేస్తూ ప్రజలను శునకాల వల్ల పడుతున్న భయాన్ని అధికారులు విముక్తి కల్పిస్తున్నారు. ప్రతి గల్లీలో శునకాల బెడద రోజు రోజుకి పెరుగుతోంది. ప్రతి వీధిలో శునకాలు పాదచారులపై, దాడులు చేసి విచక్షణ రహితంగా కరుస్తున్నాయి. అంతే కాకుండా వాహనాలపై వెళ్ళే వాహనదారులపై, కుక్కల బౌయ్ బౌయ్ అంటున్నాయి. దీంతో ఇంటిలో నుండి ప్రజలు, పిల్లలు బయటకు రావాలంటేనే జనం జంకుతున్నారని మున్సిపల్ అధికారులకు పలు మార్లు ఫిర్యాదు చేయగా అధికారులు ఎట్టకేలకు శుక్రవారం బాగారెడ్డి పల్లి, శాంతినగర్ లో డాగ్ క్యాచింగ్ సిబ్బందిని రప్పించి ఇక శునకాల నుండి స్థానిక ప్రజలను కాపాడే దిశగా అడుగులు వేశారు. జహీరాబాదులో మున్సిపల్ అధికారులు కుక్కల బెడద నుంచి విముక్తి కల్పిస్తున్నాందుకు స్థానిక పట్టణంలోని వీధులు, ఆయా కాలనీలకు చెందిన ప్రజలు మున్సిపల్ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నారు..

విశ్రాంత వ్యవసాయ విస్తరణాధికారుల సంఘ నూతన పాలకవర్గం ఏకగ్రీవ ఎన్నిక

చట్టం, ఖమ్మం ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర విశ్రాంత వ్యవసాయ విస్తరణాధికారుల సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా యూనిట్ సర్వసభ్య సమావేశం మరియు రానున్న మూడు సంవత్సరాల కాలానికి ఎన్నికలు శుక్రవారం ఉదయం 11 గంటలకు ఖమ్మం రెడ్ క్రాస్ సొసైటీ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశానికి పూర్వ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ch. భద్రయ్య అధ్యక్షత వహించారు. రాష్ట్ర సంఘ అధ్యక్షుడు ఎస్. కోటేశ్వర్, రాష్ట్ర సంఘ ప్రధాన సలహాదారు ఎస్. పాపినాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని పింఛన్‌దారులు అనేక అన్యాయాలకు గురవుతున్నారని, వారికి లభించాల్సిన రాయితీలు నిలిపివేయబడుతున్నాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితిని ఎదుర్కోవడానికి సమైక్య పోరాటమే మార్గమని వారు హితవు పలికారు. తదుపరి ఖమ్మం జిల్లా యూనిట్‌కు సంబంధించిన నూతన పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల ప్రక్రియను రాష్ట్ర కోశాధికారి ఎ. సత్యనారాయణ పర్యవేక్షించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి. రమామనోహర్‌రావు సమావేశంలో పాల్గొన్నారు.

రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించిన వేములవాడ రూరల్ పోలీస్

చట్టం, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా వేములవాడ రూరల్ మండల పరిధిలోని మర్రిపల్లి గ్రామంలో "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువత, క్రీడాకారులు, ప్రజలు మరియు పోలీస్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. మర్రిపల్లి గ్రామంలోని కస్తూరి భా విద్యాలయం నుండి మర్రిపల్లి బస్టాండ్ వరకు 2 కిలోమీటర్ల మేర "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ ఎస్ఐ వెంకట్రాజం మాట్లాడుతూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశ ఐక్యతకు, సమగ్రతకు చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆలోచనలు, స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని, పటేల్ సేవలను ప్రజలకు పరిచయం చేయడం సమాజానికి అత్యంత అవసరమని తెలిపారు. అలాగే, "రన్ ఫర్ యూనిటీ" వంటి కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యత, సమగ్రత పట్ల ప్రజల్లో చైతన్యం పెంపొందుతుందని అన్నారు. దేశ ఐక్యతకు ప్రతి పౌరుడు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల విద్యాధికారి కిషన్, ఏఎస్ఐ రవీందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు, కానిస్టేబుల్స్ రాజశేఖర్, సతీష్, రమేష్, ఆరిఫ్, దేవరాజు, వినయ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువత, క్రీడాకారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పెగడపల్లి గ్రామంలో డ్రైనేజ్ మరమ్మతులు

చట్టం, బోధన్ : నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం పెగడపల్లి గ్రామం బస్టాండ్ ప్రాంతంలో డ్రైనేజ్ పైపు లీకేజీ కారణంగా మురికినీరు రోడ్డుమీదకు వెల్లువెత్తి ప్రజలకు ఇబ్బందిగా మారింది. విషయం తెలుసుకున్న పంచాయతీ సిబ్బంది వెంటనే స్పందించారు. పంచాయతీ నిధులతో జేసీబీ సహాయం తీసుకుని శుక్రవారం నాడు డ్రైనేజ్ పైపులను మరమ్మతులు చేయడం జరిగింది. ప్రజలకు శుభ్రమైన పరిసరాలు కల్పించేందుకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటామని పంచాయతీ సెక్రటరీ తెలిపారు. స్థానికులు పంచాయతీ సిబ్బంది స్పందనపై హర్షం వ్యక్తం చేశారు.

శ్రీ విఠలేశ్వర స్వామి నీ దర్శించుకున్న మేడపాటి ప్రకాష్ రెడ్డి

చట్టం నవీపేట్ : కార్తీక మాస పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం నవీపేట్ మండలంలోని యంచ గ్రామంలో గల శ్రీ విఠలేశ్వర స్వామిని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆ భగవంతుని వేడుకోవడం జరిగిందని అన్నారు. అనంతరం మేడపాటి ప్రకాష్ రెడ్డిని యంచ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు బిజెపి కార్యకర్తలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి మైసరాద, బోధన్ నియోజకవర్గాల వివిధ మండలల అధ్యక్షులు గోపి, కిషన్, ఇంద్రకరణ్, సిర్ప సుదర్శన్, గంగాధర్, నవీపేట్ మండల ప్రధాన కార్యదర్శి మంత్రి రాజేందర్ గౌడ్, నవీపేట మండల నాయకులు భూమన్న, సాయికుమార్, భునాది ప్రవీణ్, రాజు, జై సింగ్, యంచ గ్రామ విడిసి పెద్దలు రొడ్డ సాయిలు, టైలర్ గంగాధర్, లాలు యాదవ్, ధర్మాజీ తదితరులు పాల్గొన్నారు.

నూతన దంపతులను ఆశీర్వదించిన గంట కళావతి

చట్టం / పరకాల ; పరకాల పట్టణంలోని 12వ వార్డుకు చెందిన కనుకుంట్ల రమాదేవి రవీందర్ ల కుమారుడు కార్తికేయ స్వాతి ల వివాహము పరకాల పట్టణంలోని మహాదేవ కన్వెన్షన్ హాల్లో జరగగా పరకాల పట్టణ బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.

ఇందూరు లో ఘనంగా సర్దార్ పటేల్ 150వ జయంతి

- బీజేపీ ఆధ్వర్యంలో భారీ రన్ ఫర్ యూనిటీ
- పటేల్ కేవలం నాయకుడు కాదు; ఆయన ఒక శక్తి: ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

చట్టం ఇందూరు: మన దేశ సుస్థిర నిర్మాణానికి విశేష సేవలు అందించిన ఉక్కుమనిషి, భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని నిజామాబాద్ నగరంలో బీజేపీ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ పేరుతో భారీ ర్యాలీ మరియు నివాళుల కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ఆర్ఆర్ చౌరస్తాలోని శివాజీ విగ్రహం నుండి వర్ని చౌరస్తా వద్ద ఉన్న సర్దార్ పటేల్ విగ్రహం వరకు ఈ భారీ మార్చ్ అత్యంత ఉత్సాహంగా సాగింది. జాతీయ జెండాలు, దేశభక్తి నినాదాలతో కూడిన ఈ ర్యాలీలో నగర వాసులు, యువత భారీ సంఖ్యలో పాల్గొని తమ దేశభక్తిని చాటుకున్నారు.

పటేల్ ఒక శక్తి, సంకల్పం

ఈ సందర్భంగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ సర్దార్ పటేల్ గారి సేవలను కొనియాడారు. సర్దార్ పటేల్ గారు కేవలం ఒక నాయకుడు కాదు, ఆయన ఒక శక్తి, ఒక సంకల్పం, ఒక ధైర్యస్వరూపం అని ప్రశంసించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే 562 సంస్థానాలను బలప్రయోగం కాకుండా, తెలివితేటలు మరియు దౌత్యంతో భారతదేశంలో విలీనం చేయడం చరిత్రలో ఒక అద్భుతమని ఆయన గుర్తుచేశారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో పటేల్ గారి కలల భారత్ సాకారం అవుతోందని, ప్రపంచంలోనే అతి పెద్ద స్టాచ్యూ ఆఫ్ యూనిటీ నిర్మాణం పటేల్ గారి వారసత్వాన్ని నూతన భారతానికి పరిచయం చేసిందని ఎమ్మెల్యే అన్నారు. వర్ని చౌరస్తా ఇకపై పటేల్ చౌరస్తా సర్దార్ పటేల్ జయంతిని జరుపుకోవడం అనేది కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదని, భారత ఐక్యతను కాపాడే బాధ్యతను మళ్లీ గుర్తుచేసుకునే రోజు అని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా సర్దార్ పటేల్ గారి మహనీయ స్ఫూర్తికి గుర్తుగా వారి విగ్రహం ఉన్న వర్ని చౌరస్తాను ఇవాళ్టి నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ చౌరస్తా'గా పిలవాలని ఆయన కోరారు. యూనిటీ మార్చ్ అనంతరం సర్దార్ పటేల్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జాతీయ పసుపు బోర్డు జాతీయ చైర్మన్ శ్రీ పల్లె గంగారెడ్డి గారు, బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆరోపణలు అసత్యం .. అని నిరూపిస్తే.. శిరక్షేధన రాజకీయాలకు దూరం...మాజీ జెడ్పిటిసి ద్రోణవల్లి సతీష్

చట్టం న్యూస్ బీర్కుర్ : పనులు చేయకుండానే బిల్లులు తీసుకున్నానన్న ఆరోపణలు పూర్తిగా అసత్యమని, నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని బీర్కూర్ మాజీ జెడ్పీటీసీ ద్రోణవల్లి సతీష్ అన్నారు. గురువారం బీర్కూరు మండలం బైరాపూర్ గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పోచారం వర్గీయులు తనపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలే ముఖ్యమన్న భావనతో బైరాపూర్, సాంబాపూర్, మల్లాపూర్, నారాయణపూర్ గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేశానన్నారు. అభివృద్ధి కార్యక్రమాలను ఓర్వలేక పోచారం అనుచరులుగా లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. బైరాపూర్ గ్రామ అభివృద్ధికి సుమారు రూ. 15 లక్షలు సొంత ఖర్చులతో పని చేశానని తెలిపారు. బైరాపూర్ చెరువు ముందు రోడ్డు పనులకు రూ.2.5 లక్షలతో పైపులు, ఫార్మేషన్, మొరం వేయించారని చెప్పారు. విఠలేశ్వర ఆలయానికి ధ్వజస్తంభం కోసం రూ. 2 లక్షలు తనవంతుగా, రూ. 11 వేలు డాక్టర్ శ్రీనివాస్‌తో కలిపి ఖర్చు చేశారని అన్నారు. విటలేశ్వర ఆలయానికి వచ్చిన రాజకీయ ప్రముఖుల సత్కారానికి, గుడి నిధులకు సంబంధం లేకుండా రూ. 4 లక్షలు సొంతంగా వెచ్చించానని చెప్పారు. 32 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు ప్రహరీ గోడల కోసం రూ. 1.5 లక్షలు స్వంతంగా ఖర్చు చేశారని తెలిపారు. సొంత భూమిలో 13 మంది లబ్ధిదారులు ఇళ్లు కట్టుకునేలా అవకాశం కల్పించి, వారిలో 12 మందికి ఒక్కొక్కరికి 100 బస్తాల సిమెంట్ ఇచ్చినట్టు వివరించారు. భక్తుల సౌకర్యార్థం నడకదారిపై షెడ్ నిర్మాణానికి రూ. 2.5 లక్షలు స్వంతంగా, రూ. 35 వేలు గుడి నిధులతో కలిపి ఖర్చు చేశారని వివరించారు. విగ్రహాల పునఃప్రతిష్ఠ సమయంలో బ్రాహ్మణ సేవల కోసం రూ. 2 లక్షలు, రూ. 1.5 లక్షలు గుడి కమిటీ ద్వారా చెల్లించారని వివరించారు. స్మశాన వాటికలో బోరు వేయించడం, చెరువులో మట్టి పూడిక తీసి మొరం వేయించడం వంటి పనులు తన ఆధ్వర్యంలో జరిగాయని చెప్పారు. స్మశానవాటిక కోసం నాలుగు ఎకరాల భూమి కొనుగోలు చేసి, బిల్లులు లేపారన్న ఆరోపణలు పూర్తిగా అబద్ధమని, దీనిపై పోచారం శ్రీనివాస్ రెడ్డిని బహిరంగంగా అడుగుతున్నారు. ఏదైనా బిల్లు తీసుకున్నట్లు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని సవాల్ విసిరారు.

భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చిత్రపటానికి నివాళుర్పించీనా కాంగ్రెస్ నాయకులు

చట్టం బిచ్కుంద ; భారత దేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగాధర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు భాస్కర్ రెడ్డి ఇందిరా గాంధీ ఫోటోకి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీమ గంగారం మాట్లాడుతూ భారతదేశపు కీర్తిని ప్రపంచం నలుమూలలా చాటిచెప్పిన ఉక్కు మహిళ ఇందిరాగాంధీ గారని, ఆమె రాజకీయ, వ్యక్తిగత జీవితంలో ఎన్నో ఒడుదొడుకులను ఎదుర్కొని శక్తిమంతమైన నాయకురాలిగా భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని కొనియాడారు. ఇందిరాగాంధీ గారు దేశానికి అందించిన నిరుపమాన సేవలు నాటితరం నాయకులకే కాదు నేటితరం నాయకులకు సైతం స్ఫూర్తిదాయకమని తెలిపారు. దేశంలో ఎన్నో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టారని, బ్యాంకుల జాతీయకరణ, జమీందారీ వ్యవస్థ రద్దు, గరీబీ హఠావో వంటి గొప్ప పథకాలతో భారతదేశ అత్యున్నత ప్రధానిగా ఇందిరాగాంధీ నిరూపించుకున్నారని అన్నారు. ఇందిరా గాంధీ భారతదేశ ఏకైక మహిళా ప్రధానమంత్రిగానే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా మహిళలకు స్ఫూర్తినిచ్చే నాయకురాలిగా కూడా ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని వెల్లడించారు. ప్రతి మహిళకు ఆమె చూపిన ధైర్యం, అంకితభావం నేటికీ స్ఫూర్తినిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షునితోపాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్ అశోక్, మున్నూరు కాపు అధ్యక్షులు సంతోష్, సిద్ధప్ప పటేల్ , మైనార్టీ నాయకుడు కలీం, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు లింగురాం, సాయి నీ బసవరాజు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

"రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమం నిర్వహించిన బిచ్కుంద పోలీస్

- సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి

చట్టం బిచ్కుంద ; సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి. సందర్భంగా సీఐ రవికుమార్ ఆధ్వర్యంలో బిచ్కుంద మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి కందరుపల్లి బసవేశ్వర చౌరస్తా వరకు "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమంలో భాగంగా 3k రన్ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్సై మోహన్ రెడ్డి మాట్లాడుతూ సర్దార్ వల్లభయ్ పటేల్ జన్మదినం సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవం లో భాగంగా ప్రజల కు పటేల్ చేసిన సేవలు తెలియజేయాలి అని, దేశ ఐక్యత, సమగ్రతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని, ఆయన ఆలోచనలు, స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు. "రన్ ఫర్ యూనిటీ" వంటి కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యం పెంపొందుతుందని పేర్కొన్నారు. బిచ్కుంద నుండి కందరుపల్లి వరకు త్రీ కే రన్ విజేతలకు బహుమతులను సిఐ, ఎస్ఐ ప్రధానం చేసినారు ఈకార్యక్రమంలో సిఐ తో పాటు బిచ్కుంద వ్యాపారవేత్త కోలావర్ కుమార్ సెట్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయిని అశోక్ సీమ గంగారం, కాంగ్రెస్ నాయకుడు భాస్కర్ రెడ్డి, బండు పటేల్, జ్వాలాముఖి డాక్టర్ , ఎన్ శ్రీనివాస్ సార్, నాగనాథ్ సార్ విద్యార్థులు యువత, క్రీడాకారులు మరియు పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయానికి గడప గడప ప్రచారం

చట్టం ముస్తాబాద్: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఎర్రగడ్డ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ స్థాయిలో ప్రచారం నిర్వహించారు. హస్తం గుర్తుకే ఓటు వేయాలని ప్రజలను కోరుతూ గడప గడపకు వెళ్లి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కె.కె. మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రాంత ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని నాయకులు హామీ ఇచ్చారు. ప్రజలు భారీగా స్పందించి కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు తెలపడంతో స్థానికంగా ఉత్సాహ వాతావరణం నెలకొంది.

రన్ ఫర్ యూనిటీ

- పోలీసుల ఆధ్వర్యంలో 2 కే రన్
- జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన డీఎస్పీ, సీఐ

చట్టం న్యూస్ జహీరాబాద్: మున్సిపల్ పట్టణ కేంద్రంలోని శుక్రవారం ఉదయం పోలీస్ స్టేషన్ నుండి జాతీయ రహదారి గుండా ఎంఆర్హెచ్ఎస్ గ్రౌండ్ వరకు పోలీసుల ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రీయ ఏక్తా దివాస్ 2025 రన్ ఫర్ యూనిటీ 2కె రన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఎస్పీ సైదా నాయక్, మరియు పట్టణ సీఐ శివలింగం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ దేశ హోం మినిస్టర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా రాష్ట్రీయ ఏక్తా దివాస్ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు దానిలో భాగంగానే రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని జహీరాబాద్ లో నిర్వహించామని వారు అన్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, వివిధ ఆయా కుల , రాజకీయ సంఘాలకు చెందిన యువకులు, నాయకులు మేధావులు,స్వచ్ఛందంగా వచ్చి పాల్గొనడం చాలా బాగుంది అన్నారు. దేశంలోని వివిధ సంస్థానాలు స్వయం ప్రతిపత్తి కలిగి ఉన్న వాటిని ఒకతాటిపైకి తీసుకువచ్చిన సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశమంతా ఒకటే అనే భావనను కల్పించిన కాబట్టి రాష్ట్రీయ ఏక్తా దివాస్ కార్యక్రమం ఆయన పేరుపై నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి సి విద్యార్థులు, పట్టణ ఎస్సై వినయ్ కుమార్, రూరల్ ఎస్సై కాశీనాథ్, మరియు ఏఎస్ఐలు పోలీసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

దుమారం రేపుతున్న మద్యం టెండర్లో ప్రభుత్వ ఉద్యోగి అంశం



చట్టం రామాయంపేట : తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లాలో ఓ ప్రభుత్వోద్యోగి మద్యం టెండర్లో పాల్గొని, లక్కీడీప్‌లో షాపు దక్కించుకోవడం తీవ్ర చర్చనీయాంశమైంది. విద్యా శాఖ విచారణ ప్రారంభించగా, కాంగ్రెస్ నాయకులు జోక్యం చేసుకుని లైసెన్స్ ఫీజు చెల్లించారని తెలుస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ ఉద్యోగి టెండర్లో పాల్గొన్నప్పటికీ, జిల్లాధికారులు చర్యలు తీసుకోవడానికి వెనకాడుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అధికారులు అధికార పార్టీ నాయకుల ఒత్తిడికి లొంగిపోయారని వార్తలు వస్తున్నాయి. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరపాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి.

మాధవసేవే మానవ సేవ

చట్టం రామాయంపేట : రామాయంపేట మండలం కోనాపూర్ తండా లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించి గ్రామ ప్రజలకు ఉన్నటువంటి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకుని వారికి తగు సూచనలు సలహాలు అందించి వారికి తగిన టాబ్లెట్స్ ఉచితంగా అందించారు. మా తండాకు వచ్చి మా ఆరోగ్య సమస్యలు తెలుసుకొని గోళీలు ఇచ్చినందుకు తండవాసులందరూ కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి గొప్ప నాయకుడే మాకు కావాలని తండవాసులందరూ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తండవాసులు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిభిరం

చట్టం రామాయంపేట : నిజాంపేట మండలం కల్వకుంట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్ ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించి వారికి ఉన్న సమస్యలను తెలుసుకొని తగు సలహాలు సూచనలు అందించి ఉచితంగా టాబ్లెట్స్ లను ఇవ్వడం జరిగింది. ఈ ఉచిత హెల్త్ క్యాంపులో దాదాపుగా 750 నుండి 800 మంది వరకు హాజరయ్యారు. ఈ ఉచిత హెల్త్ క్యాంపుకు హాజరైనటువంటి గ్రామస్తులు ఇంత గొప్ప నాయకుడిని మేము చూడలేదని ఇలాంటి నాయకుడే మాకు కావాలని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించినటువంటి లీలా గ్రూప్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

సామాజిక రచయితల సంఘము జిల్లా కన్వీనర్ గా వెంకగారి భూమయ్య

చట్టం, నిర్మల్ ప్రతినిధి : నిర్మల్ జిల్లాకి చెందిన జర్నలిస్ట్ వ్యాసకర్త రచయిత వెంకగారి భూమయ్య ను తెలంగాణ సామాజిక రచయిత ల సంగం జిల్లా కన్వీనర్గ నియమించిన్నట్లు తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామిడి సతీష్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోత్ ప్రేమ్ లాల్ తెలిపారు. హైదరాబాద్ లో జరిగిన సమావేశంలో వారిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సామాజిక సమస్యలు మీద రచనలు చేస్తూ పలు పత్రికలకు వ్యాసలు రాయడంలో వారు దిట్ట అన్నారు. సతీష్ రెడ్డి మ

భైంసా డివిజన్లో బాబోయ్...! పెద్దపులి

- భయాందోళన చెందుతున్న మూడు మండల ప్రజలు
- తెలంగాణ మహారాష్ట్ర అటవీ ప్రాంతంలో సంచారం
- పులిని పట్టుకోవడంలో అటవీశాఖ అధికారులు విఫలం

చట్టం, నిర్మల్ ప్రతినిధి; నిర్మల్ జిల్లాలోని భైంసా డివిజన్లో గత రెండు నెలల నుండి మూడు మండలల ప్రజలకు, పెద్ద పులి ప్రజలకు భయంతో గురిచేస్తుంది, ముఖ్యంగా మహా రాష్ట్ర తెలంగాణ ప్రాంతంలో దట్టమైన అటువైపు ప్రాంతం ఉండడంతో నేరుగా రెండు రాష్ట్రల సరిహద్దులు పెద్దపులి సంచరిస్తున్నట్లు అక్కడి గ్రామ ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం, భైంసా డివిజన్లోని తానూరు భైంసా ముధోల్ మండలాల్లో పెద్దపులి సంచరిస్తున్నట్లు తెలుస్తుంది, తానురు మండలం లో తెలంగాణ సరిహద్దు నుండి మహారాష్ట్ర వచ్చేవరకు దట్టమైన అడవి ప్రాంతం ఉండడంతో పెద్దపులి ఆ ప్రాంతంలో అడవిలోనే ఉంటుందని ఎప్పుడు బయటికి వెళ్లి సంచరిస్తుందో అని రాత్రి పగలు అనక ప్రజలు భయ భ్రాంతులకు గురవుతున్నారు. అక్కడ కొన్ని గ్రామాలకు చెందిన వారు అదిలాబాద్ ఉమ్మడి జిల్లా ప్రాంతాల నుండి అటవీ శాఖ అధికారులు ఇక్కడ నాలుగు పులులను వదిలేసి వెళ్లిపోయారని తమ తమ ఆవేదన తెలపడంతో, ఇది చర్చ అంశానియంగా మారింది, గత రెండు నెలల క్రితం తానుర్ మండలంలోని మసలుగా తాండకు చెందిన శంకర్ అనే రైతు తమ పంట పొలంలో రెండు కాడెద్దులు కట్టేసి ఇంటికి రాత్రి సమయంలో వెళ్లగా తీరా చూసేసరికి ఉదయం ఓ కాడెద్దు కడప రాన్ని చూసి కన్నీరు మున్నేరు పట్టి పెట్టుకున్న శంకర్ కుటుంబ సభ్యులను నా కాడెద్దును ఎవరు చంపేశారు అని కంటతడి పెట్టుకోగా, అక్కడ ఉన్న గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల వారు ఇక్కడ కొన్ని రోజుల నుండి పులి సంచరిస్తుంది అని తెలపడంతో నేరుగా అటవీశాఖ అధికారులను సమాచారం అందించగా వారు ప్రత్యేక బృందంతో తిరిగి పులి పాదాలను గుర్తించ డంతో ఇది పులి దాడితో కాడెద్దు పై దాడి చేసి రక్తాన్ని సాగి మాంసాన్ని తిని కళేబరాన్ని వదిలి వెళ్లిందని ధృవీకరించ డంతో అప్పట్నుండి అక్కడి ప్రజలలో భయం మొదలైంది. తాండూర్ మండలంలో, మసాలగా తాండ మొగిలి, బేంబర్, హిట్ నెల్లి లో కూడా 60 ఉన్న మేకలను సైతం దాడి చేసిన మాట విధితమే, ఎల్వి, జరీ,బోల్సా, బెల్తారోడా, కొన్ని తాండాలతోపాటు ముధోల్ మండలంలోని అంగీర్గా, రామ్ టెక్, మచ్కల్, ముధోల్, ప్రాంతాలలో కూడా పులి సంచరిస్తున్నట్లు చూసిన వ్యవసాయ రైతులు చూసి అధ్య క్షక అధికారులకు తెలిపారు, తాండూర్ మండలం బెల్ తోరడ నుండి మహారాష్ట్ర ప్రాంతం రాతి తరాటి నాందా, డబ్బారి, బళ్లాల్, వరకు అక్కడక్కడ దట్టమైన అటవీ ప్రాంతం ఉండడంతో పులి సంచరిస్తున్నట్లు అక్కడి ప్రాంత ప్రజలు కొందరు తెలిపారు. గత రెండు నెలల క్రితం జరి బోల్సా దాదాపు ఎనిమిది కిలోమీటర్ల మేర దూరం ఉండడంతో అక్కడ అటవీ ప్రాంతం ఉండడం వలన ఏకంగా పులి రహదారిపై వచ్చి కూర్చోవడంతో ఓ వ్యక్తి తమ చరవాణిలో బంధించడంతో అప్రమత్తమైన అటవీశాఖ అధికారులు ఆ ప్రాంత ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు, అంతేకాకుండా బుధవారం అర్ధరాత్రి ముధోల్ ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి సమీపాన భైంసా నిజాంబాద్ జాతీయ రహ దారిపై అనేక వందలాది వాహనాలు నడుస్తూ ఉంటాయి ఈ క్రమంలో ఇద్దరు వ్యక్తులను సాక్షాత్తు పులి కనిపించిన ట్లు తెలపడంతో, అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా పులి పాదాలను గుర్తించి ఇవి పాదాలను నిర్ధా రించగా, కంటి ఆసుపత్రి సమీపాన విద్యార్థుల బాలురు బాలికల గురుకుల పాఠశాలతో పాటు జూనియర్ కాలేజ్ విద్యార్థులు ఉండడంతో పాఠశాలలో విద్యార్థులు పానప యంగా భయాందోళనకు గురవుతున్నారుపాఠశాలలో విద్యార్థులు పానపయంగా భయాందోళనకు గురవుతు న్నారు. ముధోల్ కంటి ఆసుపత్రికి నిత్యం వందల సంఖ్యలో మహారాష్ట్ర తెలంగాణ ప్రాంతాల నుండి కంటి చికిత్స కోసం తరలివస్తారు ఈ నేపథ్యంలో అక్కడి అధికారులతో పాటు వ్యవసాయం చేసే వారు కూడా భయపడుతున్నారు. ప్రస్తు తం పత్తి పంట ఉండగా పత్తిని తొలిచే కూలీలు యజమాని పంట పొలాలకు వెళ్లాలంటే జంకుతున్నారు. పులిని పట్టు కోవడంలో అటవీశాఖ అధికారుల విఫలం ఈ నేపథ్యంలో గత మూడు నెలల నుండి మూడు మండలాల్లో పులి సంచరి స్తున్న సందర్భంగా నిర్మల్ జిల్లా అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించగా ఇప్పటివరకు పులిని పట్టుకోవడా నికి ఎలాంటి దాఖలు కనబడకపోవడంతో అగ్రహం వ్యక్తం చేస్తూ ఇక్కడ పులి ఉన్నదంటే వచ్చి పులి పాదాలను చూసి వెళ్లడం తో పాటు పులిని పట్టుకోవడం అటవీశాఖ అధికా రులు విఫలమవుతున్నారని స్థానికులతో పాటు పలువురు గ్రామస్తులు తమ తమ ఆవేదనతో చెబుతున్నారు. మూడు మండలాల్లో ఎక్కడైనా పెద్దపులి కనబడిందంటే బాబోయ్ పులి అంటూ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న సం దర్భంగా అటవీశాఖ అధికారులు ఉరుకులు పరుగులు తీస్తున్నారు. ఈ నేపథ్యంలో అటవీశాఖ అధికారులను సమాచారం నిమిత్తం చరవాణిలో సంప్రదించగా చరవాణి లో సంప్రదించకపోవడంతో స్పష్టంగా, నిరాకరిస్తున్నట్లు తెలుస్తుంది.

నేచురల్ జ్యూస్ స్టాల్ ప్రారంభించిన డిఎస్‌పి నరేందర్ గౌడ్

చట్టం రామాయంపేట : రామాయంపేట పట్టణంలో స్థానిక బస్టాండ్ ఎదురుగా శ్రీ సాయి మెడికల్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన నేచురల్ జ్యూస్ స్టాల్ ను తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్య క్రమానికి రామాయంపేట సీఐ వెంకట రాజా గౌడ్, ఎస్సై బాలరాజు గౌరవ అతిథులుగా హాజరై స్టాల్‌ను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా డీఎస్పీ నరేందర్ గౌడ్ మాట్లాడుతూ, ఆరోగ్యంగా ఉండడానికి వ్యాయామం ఎంత ముఖ్యమో, ఆరో గ్యకరమైన ఆహారం కూడా అంతే ముఖ్యం అని అన్నారు. ఉదయం వ్యాయామం చేసిన తరువాత ఇలాంటి నాచురల్ జ్యూస్‌లను తాగడం వలన శరీరానికి తక్షణ శక్తి లభిస్తుందని తెలిపారు. రామాయంపేటలో ఇలాంటి ఆరోగ్యకరమైన జ్యూస్ స్టాల్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. స్టాల్ నిర్వాహకుడిని అభినందిస్తూ మాట్లాడిన సీఐ వెంకట రాజా గౌడ్, పట్టణ ప్రజల ఆరోగ్యానికి ఇది ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఎస్సై బాలరాజు ఈ వ్యాపారం రోజురో జుకూ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బసన్నపల్లి మల్లేశం, బిజెపి మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడు జంగంపల్లి శంకర్ గౌడ్ తో పాటు పలువురు స్థానికులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సమైక్యతా దినోత్సవం

చట్టం సిద్దిపేట ప్రతినిధి : సిద్దిపేట ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ ఎస్ ఎస్) ఆధ్వర్యంలో "జాతీయ సమైక్యతా దినోత్సవం" ఘనంగా ని ర్వహించారు. అనంతరం జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారా యణ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్ల భాయ్ పటేల్ పుట్టి 150 సంవత్స రాలు పూర్తి అయ్యిందని భారత దేశ చరిత్రలో అజరామర నాయకుడు స్వాతంత్ర్యం అనంతరం ఆయన భారత తొలి హోం మంత్రిగా, ఉప ప్రధానిగా పనిచేసారని దేశంలోని వివిధ సంస్థానాలను భారత దేశంలో విలీనం చేసి దేశాన్ని ఏకతా పథంలో నడిపారు అని సర్దార్ వల్లభాయ్ పటేల్ దూరదృష్టి, క్రమశిక్షణ, దేశభక్తి వల్లే నేటి భారత్ ఒక సమైక్య దేశంగా నిలిచిందని పేర్కొన్నారు. యువత ఆయన ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని యన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ దరిపల్లి నగేశ్ సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లెక్చరర్ సుధాకర్ రెడ్డి, దేవయ్య, స్టూడెంట్ కౌన్సిలర్ కనక చంద్రం, ఫాతిమా, వెంకటరమణ, సత్యనారాయణ, రాజ్యలక్ష్మి, నరేందర్ రెడ్డి, కోమరయ్య, అశోక్, నంటా శ్రీనివాస్ రెడ్డి, గంగాధర్, రఘురాజ్, దాస్, రాజశేఖర్, షాహానా కౌసర్, ప్రసాద్, విజయ్ భాస్కర్, ఎన్ ఎస్ ఎస్ వాలెంటిర్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ముగ్గురు వ్యక్తులకు 03 రోజుల జైలు శిక్ష

చట్టం రామగుండం కమిషనరేట్: రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి.రాజేశ్వరరావు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన 9 మందిని, సెకండ్ అడిషనల్ మేజిస్ట్రే ట్ గోదావరిఖని వెంకటేష్ దుర్వ ముందు హాజరుపరుచగా 6 గురికి 12,000/ రూపాయల జరిమానా విధించారు. ఇద్దరు వ్యక్తులకు రెండవసారి పట్టుబడగా 03 రోజుల జైలు శిక్ష విధించారు. మరొక వ్యక్తి మూడోసారి డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబ డిన షేక్ కమ్మరుద్దీన్ అనే వ్యక్తి ఆటో డ్రైవర్ కి నాలుగు రోజుల జైలు శిక్ష విధించడం జరిగింది. వీరిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించడం జరిగిందని రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి.రాజేశ్వరరావు తెలిపారు.

ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులు

- కుటుంబ సభ్యుల కోసం ఎక్కవ సమయాన్ని కేటాయించాలి
- పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా

చట్టం రామగుండం కమిషనరేట్: రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి నేడు ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఘనంగా సత్క రించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమములో పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులు ఏఎస్ఐ రామస్వామి పెద్దపల్లి పోలీస్ స్టేషన్, హెడ్ కానిస్టేబుల్ ఎస్. తిరుపతి పీసీఆర్ రామగుండం లను పోలీస్ కమిషనర్ పూలమాలలతో ఘనంగా సత్కరించడంతో పాటు, వారికి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.... తమ కుటుంబ క్షేమం కన్నా సమాజం క్షేమం కోసం నిరంతరం విధులు నిర్వహించేది పోలీసులు మాత్రమేనని, ప్రస్తుతం ఉద్యోగ విరమణ చేస్తున్న పోలీస్ అధికారులు వారి విధి నిర్వహణ సమయంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవడంతో పాటు, కొన్ని సమయాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించి వీరు రేపటి తరం పోలీసులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని ఉద్యోగవిరమణ చేసిన పోలీసు అధికారులు తమ ఆరోగ్యం కోసం నిరంతరం యోగ లేదా వ్యాయామాన్ని కొనసాగించడంతో పాటు, ఇప్పటి నుండి వారి కుటుంబ సభ్యులతో సమయాన్ని కేటాయించాలని సుఖ సంతోషాలతో, ఆనందంగా జీవితం గడపాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్ , ఏఓ శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ ఐ లు వామన మూర్తి, మల్లేశం, సూపరిండెంట్స్ ఇంద్రసేనారెడ్డి, సందీప్, రామగుండం పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్ల కుంట పోచలింగం తో పాటు పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు వారి బంధుమిత్రులు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా సర్దార్ పటేల్ జయంతి

- దేశ ఐక్యతను చాటిన దివ్యాంగ విద్యార్థులు
- ఐక్యమత్యమే మహాబలం' నినాదాలతో హోరెత్తించిన మానసిక దివ్యాంగులు

చట్టం నిజామాబాద్: దేశ సమగ్రత కోసం కృషి చేసిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సం దర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతి నగర్‌లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ ది వ్యాంగుల పాఠశాల ఆధ్వర్యంలో బుధవారం మానసిక దివ్యాంగ, అంధ విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం భారీ ర్యాలీ నిర్వహించింది.

యూనిటీ' నినాదాలతో ర్యాలీ

స్నేహ సొసైటీ పాఠశాల నుండి పురవీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో విద్యార్థులు దేశ ఐక్యతను చాటిచెప్పే విధంగా నినాదాలు చేశారు. ఐక్యమత్యమే మహాబలం, హమ్ సబ్ ఏక్ హై, యునైటెడ్ వి స్టాండ్, మేరా భారత్ మహాన్ వంటి నినాదాలతో పురవీధులను హోరెత్తించారు.

పటేల్ సేవలను కొనియాడిన నిర్వాహకులు

ర్యాలీ అనంతరం స్నేహ సొసైటీ దివ్యాంగుల పాఠశాల లో దేశ ఐక్యత ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్. సిద్దయ్య, అంధుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. జ్యోతి, మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి మాట్లాడారు. స్వాతంత్ర్యం అనంతరం వివిధ సంస్థానాధీశుల పాలనలో ఉన్న రాష్ట్రాలను, నైజాం పాలనలో ఉన్న హైదరాబాద్‌తో సహా పలు ప్రాంతాల ను భారత యూనియన్‌లో కలిపి దేశ సమగ్రతకు కృషి చేసిన గొప్ప వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొని యాడారు. దేశ ఐక్యత, కుల మతాలకతీతమైన ఐక్యత కోసం ఆయన పోరాడారని గుర్తు చేశారు. పటేల్ వ్యవ సాయ రైతాంగానికి వెన్నుదన్నుగా ఉండి పోరాడటం వల్లే ఆయనను అన్నదాతలు సర్దార్'గా పిలవడం జరిగిందని తెలిపారు. దేశ సమైక్యత, సౌభ్రాతృత్వం ప్రతి ఒక్కరికి తెలియజేయాలనే లక్ష్యంతో, మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్‌మెంట్ (భారత ప్రభు త్వం) ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించిన ట్లు వివరించారు. ప్రతి ఒక్కరూ కలిసి ఉన్నప్పుడే దేశ ఐక్యత ఇతర దేశాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్. సిద్దయ్య, ప్రిన్సిపాల్స్ జ్యోతి, రాజేశ్వరి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ వల్లభభాయి పటేల్ 150వ జయంతి వేడుకలు

చట్టం, నిజామాబాద్ ప్రతినిధి : దేశ ఐక్యతకు ప్రతీకగా నిలిచిన ఉక్కుమనిషి భారతరత్న సర్దార్ వల్లభభాయి పటేల్ 150వ జయంతి సందర్భంగా నిజామాబాద్ నగరంలో జాతీయ ఐక్యత దినోత్సవాన్ని బీజేపీ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఆర్ఆర్ చౌరస్తా శివాజీ విగ్రహం వద్ద నుంచి వర్ని చౌరస్తాలోని సర్దార్ పటేల్ విగ్రహం వరకు "రన్ ఫర్ యూనిటీ" పేరిట భారీ ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాలతో, దేశభక్తి నినాదా లతో నగరం ఉత్సాహభరితంగా మారింది. యువత, మహిళలు, నగరవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ నేతృత్వంలో నిర్వ హించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనా రాయణ పాల్గొని మాట్లాడుతూ, "సర్దార్ పటేల్ కేవలం నాయకుడు కాదు; ఆయన దేశ నిర్మాణానికి ప్రతీక. భారత స్వాతంత్ర్యం తరువాత 562 సంస్థానాలను భా రతదేశంలో విలీనం చేయడం చరిత్రలో అద్భుత ఘట్టం. ఆయన తెలివితేటలు, దౌత్యం, కఠిన నిర్ణయాలు దేశాన్ని ఐక్యంగా నిలిపాయి" అన్నారు. "ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో పటేల్ కలల భారత్ సాకారం అవుతోంది. ప్రపంచంలోనే అతి పెద్ద విగ్రహం — Statue of Unity — పటేల్ వారసత్వాన్ని నూతన భారతానికి పరిచయం చేసింది. పటేల్ స్ఫూర్తి అంటే బలమైన నిర్ణయాలు, స్థిర నిబద్ధత" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన, "సర్దార్ పటేల్ జయంతి జరు పుకోవడం కేవలం ఒక వేడుక కాదు. భారత ఐక్యతను కాపాడే బాధ్యతను గుర్తు చేసుకునే రోజు ఇది. యువత ఆయన త్యాగం, నిబద్ధతను ఆదర్శంగా తీసుకోవాలి" అని పిలుపునిచ్చారు. అనంతరం బీజేపీ నాయకులు సర్దార్ పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఐక్యత, సేవ, దేశభక్తి విలువలను ఆచరిం చాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వర్ని చౌరస్తాను "సర్దార్ వల్లభభాయి పటేల్ చౌరస్తా"గా పిలవాలని బీజేపీ నాయకులు నిర్ణయించారు. కార్యక మంలో జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, నగర ప్రజలు భారీగా పాల్గొన్నారు.

రైతుల సమస్యలపై బీజేపీ వినతి

తడిసిన ధాన్యాన్ని ఆంక్షలు లేకుండా కొనాలి

చట్టం న్యూస్ బీర్కుర్ : బీర్కూరు మండలంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, బీర్కూరు మండల కేంద్రంలోని తహ సీల్దార్ కార్యాలయానికి బుధవారం బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. వర్షాలతో భారీగా తడిసిన ధాన్యం కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నా రని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఆంక్షలు లేకుండా వెంటనే ధాన్యం కొనుగోలు ప్రారంభించాలని నాయకులు కోరారు. క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వడం సహా, వడ్లు కొనుగోలు చేసే సమయంలో తరుగు తీసి రైతులకు నష్టం కలిగించే విధానాన్ని నిలి పివేయాలని డిమాండ్ చేశారు. అదనంగా కేంద్ర ప్రభు త్వం అమలు చేస్తున్న 'ఫసల్ బీమా యోజన' పథకాన్ని రాష్ట్రంలో అమలు చేసి, నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా నిలవాలని తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు నాగేల్ల సాయికిరణ్ మాట్లాడుతూ, "రైతులు కష్టాల్లో ఉన్నారు. ప్రభుత్వం వెంటనే సహాయం చేయాలి. రైతులను ఆదుకోకపోతే, బీజేపీ ఆధ్వర్యంలో ధర్నాలు, ఆందోళనలు చేపడతాం. సబ్‌కలెక్టర్ కార్యాల యం ముట్టడికి కూడా సిద్ధమే" అని హెచ్చరించారు. కా ర్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లెల యోగేష్, మండల ఉపాధ్యక్షులు చేపూరి హనుమాన్లు, నూకల రాము, వడ్ల బసవరాజ్, బీజేపీ నాయకులు పండరి, రాజు, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రిని పరమర్శించిన విట్టల్ రెడ్డి

చట్టం, భైంసా : తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, తన్నీరు హరీష్ రావు తండ్రి ఇటీవల స్వర్గస్తులు కాగా, విషయం తెలుసుకున్న ముధోల్ మాజీ శాసనసభ్యులు జి. విఠల్ రెడ్డి మంత్రి స్వర్గ హానికి వెళ్లి వారిని పరామర్శించడం జరిగింది. సానుభూతి తెలిపి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. మాజీ శాసనసభ్యు లు వెంట, ఏ.ఎం.సి వైస్ చైర్మన్ ఎండీ ఫరూక్ అహ్మద్, మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ రాజన్న, మాజీ జెడ్పిటిసిఏఎంసీ ఉత్తం బాలేరావు రావు, ఏఎంసీ డైరెక్టర్ అరుణ్ తదితరులు ఉన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మదేవేందర్ రెడ్డి

చట్టం రామాయంపేట : మెదక్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాగి. అశోక్, వనజల కుమారుడు రాగి. సుమంత్ వివాహం సుప్రియా తో శుక్రవారం హైదరాబాద్ సప్తకన్వెన్షన్లో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకలకు హాజరైన మాజీ డిప్యూటీ స్పీకర్, మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు యం. పద్మాదేవేందర్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట నాయకులు లింగ రెడ్డి, జుబెర్ అహ్మద్, మోహన్ నాయక్ తో పాటు రాగా వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

అస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించాలి

- కేంద్ర మంత్రిత్వ వ్యవహారాల శాఖ కార్యదర్శి విభూ నాయర్

చట్టం, నిర్మల్ ప్రతినిధి : ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాన్ని వి జయవంతంగా కొనసాగించాలని కేంద్ర గిరిజన మంత్రిత్వ వ్యవహారాల శాఖ కార్యదర్శి విభూ నాయర్ అన్నారు. శుక్ర వారం కేంద్ర గిరిజన మంత్రిత్వ వ్యవహారాల శాఖ కార్యదర్శి విభూ నాయర్ ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో ఎంపికైన పలు బ్లాకుల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రా రంభించిన ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాన్ని పకడ్బందీగా కొనసాగించాలని అన్నారు. వెనుకబడిన ప్రాంతాల ప్రజల అభివృద్ధి లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని, ఈ లక్ష్యానికి అనుగుణంగా అధికారులు చొరవ తీసుకోవాలని చెప్పారు. పలు సూచికలలో వంద శాతం పురోగతి సాధించాలని పేర్కొన్నారు. ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాలను నిరంతరం ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తూ ఉండాలని అన్నారు. అధికారులకు ఎప్పటికప్పుడు మార్గనిర్దేశం చేయాలని వివరించారు. విద్య, వైద్యం, పోషక లోపాల నిర్మూలన, వ్యవసాయం, మౌలిక సదుపాయాల కల్పన, తదితర అంశాలలో మెరుగైన ప్రగ తిని సాధించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా గిరిజనాభివృద్ధి శాఖ అధికారి అంబాజీ, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్‌లో "రన్ ఫర్ యూనిటీ" ఘనంగా నిర్వహణ

చట్టం, ముస్తాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమం ఘనంగా జరిగింది. సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఐక్యతకు ప్రతీకగా ముస్తాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో ఈ 2కే రన్ నిర్వహించారు. కార్యక మాన్ని స్థానిక ఎస్ఐ గణేష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లభభాయ్ పటేల్ దేశ ఐక్యత, సమైక్యతకు ప్రతీకగా నిలిచారని, ఆయన తత్వాలను యువత అనుసరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ రన్‌లో స్థానిక ప్రజలు, క్రీడాకారులు, నాయకులు, పోలీసులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 2 కే రన్ : ఎస్సై సృజన

చట్టం నార్సింగి : మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో ఎస్సై సృజన ఆధ్వర్యంలో శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని టుకే రన్ నిర్వహించా రు యువత భావిభారత తరానికి ముందుండాలని ఎలాంటి చెడు అలవాట్లకు లోను కాకూడదు అని ఆమె యువతకు సూచించారు. ఈ సందర్భంగా నార్సింగి ఎస్సై సృజన మాట్లా డుతూ భారత ప్రభుత్వం 2014లో ఈ కె దివాస్ ను ప్రారంభిం చిందని ఇది ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న జరుపుకుంటాం అని అన్నారు పటేల్ జయంతిని పురస్కరించుకొని ఈరోజు దేశ సమగ్రతను ఐక్యతను భద్రతకు ఉన్న ప్రాముఖ్యతను గుర్తు చేసుకుని అన్ని సంస్థానాలను విలీనం చేసి ఉక్కు మంచిగా పేరు పొందాడాని వారు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఎస్సై సృజన స్టేషన్ సిబ్బంది పలు రాజకీయ నాయకులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఐక్యతకు పటేల్ స్ఫూర్తి...2 K రన్వే ప్రారంభించిన ఎస్సై అరుణ్ కుమార్

చట్టం. పెద్ద కొడప్గల్ : మండల కేంద్రంలో జాతీయ ఐక్యత దినోత్సవం (అక్టోబర్ 31) సందర్భంగా, భారత ఐక్యతా స్ఫూర్తికి ప్రతీక అయిన సర్దార్ వల్లభభాయి పటేల్ 150వ జయంతి పురస్కరించుకొని రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని ఎస్ఐ అరుణ్ కుమార్ జాతీయ జెండాను ఊపి ఈ కార్యక్రమ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అ

నిర్మల్ ఉత్సవాల నిర్వహణకు అధికారులు సన్నద్ధం కావాలి

▶ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

చట్టం, నిర్మల్ ప్రతినిధి : నిర్మల్ ఉత్సవాల నిర్వహణకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని తన చాంబర్ లో నిర్మల్ ఉత్సవాల నిర్వహణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నడూ లేని విధంగా గత సంవత్సరం నిర్మల్ ఉత్సవాల పేరిట కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి, రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందామని అన్నారు. నిర్మల్ జిల్లా చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని నిర్మల్ ఉత్సవాల వేదిక ద్వారా ఆవిష్కరించామని, ఈ సంవత్సరం కూడా రెట్టించిన ఉత్సాహంతో పనిచేసి నిర్మల్ ఉత్సవాలను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమ నిర్వహణకు సంబంధించి ఎన్టీఆర్ మినీ స్టేడియాన్ని సిద్ధం చేయాలన్నారు. సుందరీకరణ పనులు చేపట్టి, మరుగుదొడ్లు, పెయింటింగ్స్, లైటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. పార్కింగ్ కొరకు ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలని సూచించారు. జిల్లాలోని పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ సామాజిక మాధ్యమాలలో గుర్తింపు పొందిన జిల్లాకు చెందిన ప్రముఖులతో నిర్మల్ ఉత్సవాల కార్యక్రమ ప్రచారానికి సంబంధించి వీడియోలను రూపొందించాలని వివరించారు. జిల్లా ప్రజల నుంచి నిర్మల్ ఉత్సవాల కార్యక్రమం నిర్వహణ గురించి ఆలోచనలు, అభిప్రాయాలు ఆహ్వానించాలని సూచించారు. సంబంధిత అధికారులంతా సమన్వయంతో పనిచేసి నిర్మల్ ఉత్సవాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, డిఈఓ భోజన్న, డివైస్ఓ శ్రీకాంత్ రెడ్డి, తహసిల్దార్ రాజు, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరులకు కొవ్వొత్తుల ర్యాలీతో నివాళి

చట్టం ధర్పల్లి; పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని, శుక్రవారం సాయంత్రం ధర్పల్లి ఎస్సై ఎం .కళ్యాణి ఆధ్వర్యంలో గ్రామంలోని యువకులు స్థానిక గాంధీ చౌక్ నుండి కొవ్వొత్తుల తో ర్యాలీ నిర్వహించారు. సమాజ హితం కోసం పోలీసులు చేసే సేవ వెలకట్టలేనిదని, విధి నిర్వహణలో అమరులైన పోలీసు లకు ఘన నివాళి తెలిపారు.

సిద్ధిపేట మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహణ

▶ పట్టణ శుభ్రతపై చైర్పర్సన్ ఆగ్రహం

చట్టం సిద్ధిపేట ప్రతినిధి : సిద్ధిపేట పురపాలక సంఘం కార్యాలయంలో శుక్రవారం రోజున మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజుతో కలిసి సాధారణ సమావేశాన్ని నిర్వహించిన సిద్ధిపేట మున్సిపల్ చైర్పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు. ఏజెండాలో పొందుపరచిన టువంటి అంశాలను మేనేజర్ శ్రీనివాస్ చదివి వినిపించగా పాలకవర్గం సభ్యులు అట్టి అంశాలకు తమ ఆమోదాన్ని తెలియజేసారు. మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ.. పట్టణంలో బ్లాక్ స్పాట్స్ రోజురోజుకు పెరుగుతున్నాయంటూ అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆరుబయట చెత్త వేసేవారిని గుర్తించాలని, పట్టణ ప్రజలందరూ చెత్తను కేవలం మున్సిపల్ వాహనాలకు మాత్రమే అందచాలని సూచించారు. సమావేశంలో పట్టణ కౌన్సిలర్లు, కోఅప్షన్ సభ్యులు, మున్సిపల్, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని ఏఐటీయూసీ డిమాండ్

చట్టం కోరుట్ల : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని కార్మికుల హక్కులు సంక్షేమమును కాల రాస్తే ప్రజా క్షేత్రంలో ఉద్యమిస్తామని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు హెచ్చరించారు. శుక్రవారం రోజున కోరుట్లలో ఏఐటీయూసీ 106 వ వేడుకల సందర్భంగా మున్సిపల్ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ నేతలు మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31న బొంబాయిలో పురుడు పోసుకొని సంఘటిత అసంఘటిత రంగంలోని కార్మికులకు వేతనాలు సంక్షేమ పథకాలు ఇతర హక్కుల కోసం అనేక అహర్నిశలు ఈ సంస్థ పోరాడిందన్నారు. నేటి ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమ మరిచి పెట్టుబడుదారులకు అనుకూలంగా చట్టాలు మలుచుకోవడానికి కుట్ర పన్నుతుందన్నారు. కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ మొదటి సంస్థ ద్వారా పోరాటాలు ఉద్యమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ముక్రం, ఉపాధ్యక్షులు వెన్న మహేష్, మునుగోరి హనుమంతు, చొప్పరి గంగాధర్, అంకుష్, సరస్వతి, రాధా తదితరులు పాల్గొన్నారు. ముందుగా ఏఐటీయూసీ జెండాను ఎగురవేశారు.

ఎమ్మెల్యే హరీష్ రావుని పరామర్శించిన డాక్టర్. కె సతీష్

చట్టం సిద్ధిపేట ప్రతినిధి : మాజీమంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు తండ్రి సత్యనారాయణ ఇటీవల స్వర్గస్తులైనారు. శుక్రవారం రోజున హైదరాబాదు కోకాపేట్ లోని వారి నివాసంలో మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావుని సిద్దిపేటకు చెందిన సిద్దిపేట జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు డాక్టర్. కె సతీష్, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డి.పేర్ల కృష్ణ దయాసాగర్, ప్రచార కార్యదర్శి ముదిగొండ శ్రీనివాస్, కోశాధికారి డాక్టర్ డి ఎన్ ఎస్ స్వామి ఉపాధ్యక్షులు, సిరిసిల్ల బాల్ కిషన్, తదితరులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారి తండ్రి సత్యనారాయణ చిత్రపటానికి నివాళులర్పించారు.

ఆర్టిఐ(యు ఎఫ్) గ్రామ కన్వీనర్‌గా రమేష్ యాదవ్

చట్టం భూపాలపల్లి ప్రతినిధి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా శుక్రవారం మొగుళ్లపల్లి మండలం యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టిఐ, మొట్లపల్లి గ్రామానికి చెందిన, దేగ రమేష్ యాదవ్, గ్రామ కన్వీనర్ గా నియమించినట్లు, (యు ఎఫ్) మండల కన్వీనర్ బందారు కుమార్ యాదవ్ తెలిపారు. రమేష్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రజల చేతుల్లో వజ్రాయుధం లాంటిదని పాలనలో పారదర్శకత అవినీతి అధికారులను ప్రశ్నించే గొంతుకనై పని చేస్తానని గ్రామీణ స్థాయిలో సమాచార హక్కు చట్టాన్ని, మరింత బలోపేతం చేస్తానని రమేష్ అన్నారు. గ్రామ కన్వీనర్ గా ఎన్నిక చేసిన మండల కన్వీనర్ కు మండల కమిటీకి ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

ఉద్యోగ విరమణ సన్మాన సభలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

చట్టం / పరకాల ; పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా సేవలందించిన పెద్ది ఆంజనేయులు పదవీ విరమణ పొందిన సందర్భంగా నిర్వహించిన ఉద్యోగ విరమణ అభినందన సన్మాన సభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంజనేయులు ప్రభుత్వ సేవలో ఉన్నంత కాలం ప్రజలకు, అభివృద్ధి కార్యక్రమాలకు అంకితభావంతో సేవలందించారని కొనియాడారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన నాగుర్ల

చట్టం / పరకాల ; పరకాల ఎం.ఎన్.రావు గార్డెన్స్ లో అలియాబాద్ మాజీ సర్పంచ్ జంగిలి లక్ష్మి శ్రీనివాసరావు ఏకైక పుత్రిక సుచరిత శ్రావణ్ వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ సీఎం రేవంత్ రెడ్డికి పిండం పెట్టిన ఏబీవీపీ

చట్టం సిద్ధిపేట ప్రతినిధి : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ సిద్దిపేట శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర శాఖ పిలుపుమేరకు పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయడం చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వం అంటూ స్థానిక నూతన బస్టాండ్ వద్ద సీఎం రేవంత్ రెడ్డికి పిండ ప్రధానం చేసిన ఏబీవీపీ. ఈ సందర్భంగా ఏబీవీపీ సిద్దిపేట జిల్లా కన్వీనర్ సావుల ఆదిత్య మాట్లాడుతూ ఎన్నికలకు ముందు పెండింగ్ లో ఉన్న 8500 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేస్తామని గొప్పలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 21 నెలలు గడుస్తున్నా కనీసం రాష్ట్రంలో విద్యాశాఖకు విద్యాశాఖ మంత్రి నియమించకుండా విద్యాశాఖను స్వయంగా నేనే చూస్తున్నాను అని గొప్పలు చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి నీకు పేద, మధ్యతరగతి విద్యార్థులు కనబడడం లేదా, గత ఆరు సంవత్సరాలుగా స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాకపోవడంతో వేలాది మంది పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత చదువులు చదవలేక కళాశాలలో ఫీజులు కట్టలేక అనేకమంది పేద మధ్యతరగతి విద్యార్థులు విద్యకు దూరమవుతున్నటువంటి దుస్థితి, చదువు పూర్తి అయినటువంటి విద్యార్థులు రియంబర్స్మెంట్ రాక ఫీజులు కట్టలేక కనీసం చదివిన సర్టిఫికెట్లు తీసుకోకుండా విద్యార్థులు అరాకోరా పనులు చేసుకుంటున్న దుస్థితి ఈ రాష్ట్రంలో నెలకొన్నది మరో పక్క 21 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ మరియు కేజీబీబీలు, గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలలో నిత్యం ఫుడ్ పాయిజన్ ఘటనలతో ఇప్పటికే 113 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయిన దౌర్భాగ్యమైన పరిస్థితులు, విద్యార్థుల ప్రాణాలు పోతున్న లెక్కచేయని చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వ సీఎం రేవంత్ రెడ్డి గారు వెంటనే రాజీనామా చేయాలని లేదా పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేసి ప్రభుత్వ వైఫల్యం వల్ల సంక్షేమ హాస్టల్ లో చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు న్యాయం చేసి విద్యావ్యవస్థను పూర్తిగా పటిష్టంగా రూపుదిద్దాలని డిమాండ్ చేశారు లేనియెడల రానున్న రోజుల్లో రాష్ట్రంలో ఎక్కడికక్కడ కాంగ్రెస్ మంత్రులను ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హాస్టల్స్ కోకన్వీనర్ పవన్, రాష్ట్ర వనవాసి కోకన్వినర్ పరశురాం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఫణింధర్, నగర కార్యదర్శి చరణ్ కళాశాల అధ్యక్ష కార్యదర్శులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీతోనే కార్మికుల సమస్యల పరిష్కారం

▶ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్

▶ ఘనంగా కార్మిక సంఘం దినోత్సవ వేడుకలు జెండా ఆవిష్కరణ

చట్టం సిద్ధిపేట ప్రతినిధి : ఏఐటీయూసీ పోరాటలతోనే కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఏఐటీయూసీ సిద్ధిపేట జిల్లా కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్ అన్నారు. ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎల్లగురువారెడ్డి భవన్లో ఏఐటీయూసీ కార్మిక సంఘం జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడుతూ.. 1920 అక్టోబర్ 31న భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని ఈ దేశంలో ఉన్న కార్మిక వర్గానికి 8 గంటల పని దినం అమలు కావాలని, పని భద్రత ఉండాలని, కార్మికులకు హక్కులు చట్టాలు ఉండాలని బొంబాయి కేంద్రంగా ఏఐటీయూసీని ఏర్పాటు చేయడం జరిగిందని, ఆనాటి నుండి దేశంలో ఉన్న కార్మికుల్ని ఐక్యం చేసి పోరాటం చేసిన ఫలితంగా చట్టాలు హక్కులు సాధించుకోవడం జరిగిందన్నారు. ఈ దేశ కార్మిక వర్గానికి ఏఐటీయూసీ ఒక దిక్సూచిగా నిలబడిందని ఏఐటీయూసీ ద్వారా మాత్రమే భారతదేశంలో కార్మిక వర్గం సంపూర్ణ స్వాతంత్రం కోసం పోరాటం చేయడంతో పాటు కార్మికుల హక్కులను పొందడం జరిగిందన్నారు. కానీ ప్రస్తుతం కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం చట్టాలను రద్దు చేస్తూ కార్మికుల హక్కుల్ని హరించడంతో పాటు 12 గంటల పని విధానాన్ని తీసుకురావడానికి ప్రయత్నం చేస్తుందని కార్మిక వేతనాలు తగ్గించే కుట్రలు చేస్తున్నారని మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను కార్మిక వర్గం త్రిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి మండ పవన్, ఏఐటియుసి జిల్లా నాయకులు పిట్ల మల్లేశం, కరుణాల చంద్రం, బెక్కంటి సంపత్, తౌసుపల్లి బిక్షపతి, చెక్క ఐలయ్య, గోవిందారం నరసింహులు, చింతమడక రాజు, గంగిరాజు శ్రీనివాస్, పెయింటర్ యూనియన్ అధ్యక్షులు కనకయ్య, కార్యదర్శి రవి, పరశురాములు తదితరులు పాల్గొన్నారు

సిద్ధిపేటలో ఉచిత మెగా వైద్య శిభిరం

చట్టం సిద్ధిపేట ప్రతినిధి : సిద్ధిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మరియు వాసవి క్లబ్స్ సిద్ధిపేట వారి సంయుక్త ఆధ్వర్యంలో అగస్త్య హాస్పిటల్ ఎల్బీనగర్ హైదరాబాద్ వారిచే ఉచిత మెగా వైద్య శిబిరము రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సిద్దిపేట నందు 2 నవంబర్ 2025 ఆదివారం రోజున ఉదయం 10 నుండి ప్రారంభమగును ఈ వైద్య శిబిరంలో ఆర్థోపెడిక్ న్యూరాలజీ గ్యాస్ట్రోఎంటరాలజీ కార్డియాలజీ జనరల్ మెడిసిన్ ఫిజియోథెరపీ వీటికి సంబంధించిన ఉచిత చికిత్సలు నైపుణ్యం గల వైద్యుల బృందంతో నిర్వహించి వైద్యుల సలహా మేరకు ఈసీజీ 2డి ఎకో, బిఎండి ఎక్స్రే షుగర్ పరీక్షలు ఉచితంగా చేయబడును ఇట్టి సదవకాశాన్ని ప్రజలు వినియోగించుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సలహాలు సూచనలకు కొరకు ఏ శ్రీనివాస్ 9603708087 లో సంప్రదించగలరు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్యదర్శి గంప శ్రీనివాస్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు అయిత రత్నాకర్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తనకు ఆంజనేయులు ప్రధాన కార్యదర్శి సముద్రాల హరినాథ్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొమరవెళ్ళి చంద్రశేఖర్, ప్రతినిధులు అగస్త్య హాస్పిటల్ కి సంబంధించిన వివిధ హోదాల్లో ఉన్న వైద్యులు, నిర్వాహకులు SR శంకర్, జాన్ శ్రీను, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి మాంకాల నాగరాణి సహాయ కార్యదర్శి హేమలత జిల్లా ఆర్యవైశ్య మహాసభ యువజన విభాగం అధ్యక్షులు మంకాల నాగేష్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ సేవాదళ్ విభాగం అధ్యక్షులు డా. రావికంటి చంద్రశేఖర్ మరియు జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం అధ్యక్షురాలు పబ్బ మాధవి ప్రతినిధులు వాసవి, వనిత, యూత్ క్లబ్బుల ప్రతినిధులు, అన్నీ విభాగాల కార్యవర్గం తదితరులు హాజరుకానున్నారు అని జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి డా. మాంకాల నవీన్ కుమార్ తెలియజేశారు. సిద్ధిపేట పట్టణం మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని వైద్య శిబిరంలో అవసరమైన చికిత్సలు చేయించుకుని ఆరోగ్యంగా ఉండాలని ఈ యొక్క వైద్య శిబిరం ఏర్పాటు చేసినాము అని ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గం తెలియజేశారు.

ముస్తాబాద్‌లో మానవత్వం చాటిన కెటిఆర్ సేన

చట్టం ముస్తాబాద్ : ముస్తాబాద్ ఇందిరమ్మ కాలనీలో ఇటీవల మరణించిన మహమ్మద్ అజిమోద్దిన్ కుటుంబానికి ఆపదలో అండగా నిలిచిన కెటిఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్ మానవత్వాన్ని చాటారు. కుటుంబ ఆర్థిక పరిస్థితిని గుర్తించి, వారికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల కమిషన్ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ జాంగీర్, కరీం, రాజు, శేఖర్, మహేష్, నిజమోద్దిన్ తదితరులు పాల్గొన్నారు. స్థానికులు ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు. సమాజంలో ఇలాంటి సహాయ హస్తం అవసరమని పలువురు వ్యాఖ్యానించారు.

మాజీ జడ్పీటీసీ కి పరమర్శ

మాజీ జడ్పీటీసీ కి పరమర్శ

రాందాస్ ను పరామర్శించిన నియోజకవర్గ ఇంచార్జ్ చంద్రశేఖర్, కాంగ్రెస్ శ్రేణులు..

చట్టం న్యూస్ కోహిర్: ఇటీవల మండలానికి చెందిన తాజా మాజీ జడ్పీటీసీ రాందాస్ అనారోగ్య సమస్యతో ఆసుపత్రిలో చేరి చికిత్స పొందిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎ.చంద్రశేఖర్, మరియు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రాందాస్ నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న రాందాస్ గారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిపై చర్చించి పూర్తిగా విశ్రాంతి తీసుకొని త్వరగా కోలుకుని తిరిగి ప్రజా శ్రేత జీవితంలో భాగస్వాములు కావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కండేం నర్సింలు, కాంగ్రెస్ నాయకులు ఖాజామీయా, కవేల్లి కృష్ణ ఇక్బాల్, మొయిజ్, జైరాజ్, ముర్జల్, పరమేష్, తదితరులు పాల్గొన్నారు..

స్కూల్ బస్సులను తనిఖీ

చట్టం ఆర్మూర్: ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మామిడిపల్లి శివారులో గల సెయింట్ పాల్ పాఠశాలలో శుక్రవారం రోజు పాఠశాల బస్సులను తనిఖీ చేసిన ఆర్మూర్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాహుల్ కుమార్, ఆర్మూర్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సిఐ పి సత్యనారాయణ గౌడ్. ఈ సందర్భంగా వారు బస్సు డ్రైవర్లతో బస్సులకు సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. వారికి కొన్ని అంశాలను సూచనలు సలహాలు ఇచ్చారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి (జాతీయ ఐక్యతా దివస్)

చట్టం బిచ్కుంద ; కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ బిచ్కుందలో నేడు, ఎన్ఎస్ఎస్ యూనిట్ I& II ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ని ఘనంగా నిర్వహించారు .కళాశాల ప్రిన్సిపాల్ కె అశోక్ సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల తో నివాళులర్పించి ఆయన జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులచే జాతీయ సమైక్యతా ప్రతిజ్ఞ కూడా చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ జి.వెంకటేశం ,వై .సంజీవరెడ్డి అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

మెడికల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సిందే...

చట్టం బిచ్కుంద ; కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మున్సిపాలిటీ పట్టణ కేంద్రం లో పెద్ద దేవాడ గ్రామ మాజీ సర్పంచ్ తమ్ముని మెడికల్ ప్రారంభోత్సవ కార్యక్రమం లో జుక్కల్ మాజీ శాసన సభ్యులు హన్మంత్ షిండే పాల్గొని సంజు దేశాయ్ ని వారి తమ్ముని కి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గారికి దేవాడ మాజీ సర్పంచ్ సంజు సన్మానం చేశారు ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే తో పాటు మాజీ జెడ్పిటిసి నాల్చర్ రాజు, మాజీ మార్కెట్ చైర్మన్ మల్లికార్జున్ పటేల్, డాక్టర్ రాజు, కథగావ్ హన్మాండ్లు, నాల్చర్ శ్రీనివాస్, చింతల్ ప్రకాష్, నర్సింలు, చేతన్, గడ్డం సాయిలు మండల బి ఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల సేవలు ఎన్నటికీ మరువలేనివి

▶ ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర రెడ్డి

▶ పోలీసుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

▶ పోలీసు అమర వీరులకు ఘనంగా నివాళులు

చట్టం ఆర్మూర్: పోలీసు అమరవీరుల సేవలు ఎన్నటికీ మరువలేనివనీ ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర రెడ్డి అన్నారు. శుక్రవారం రోజు ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని పాత బస్టాండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాలలో భాగంగా ఆర్మూర్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సిఐ పి. సత్యనారాయణ గౌడ్, ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీనీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర రెడ్డి హాజరై ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అధికారుల సేవలు ఎప్పటికీ మరువలేనివని, వారిని స్మరించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అప్పారావు, ఏఎస్ఐ రాందాస్, పోలీసులు సిబ్బంది, విద్యార్థులు, యువకులు, తదితరులు ఉన్నారు.

పెద్ద టాక్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం

చట్టం డోంగ్లి; కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం డోంగ్లి మండలం పెద్ద టాకిలి గ్రామంలో శుక్రవారం రోజు ఉదయం 11 గంటలకు పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయిబాబా మద్నూర్ ఎస్సి హాస్టల్ వార్డెన్ మరియు మద్నూర్ పోలీస్ అధికారులు పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అంటారని తనం కుల వివక్ష మరియు ఎస్సీ హాస్టల్లో ఎస్సీ పిల్లలకు సంబంధించిన స్కాలర్ షిప్పులు మరియు ఉపకార వేతనాలు సంబంధించిన విషయాలు చర్చించడం జరిగింది.

పశువు సంరక్షక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

చట్టం జుక్కల్; కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం డోంగ్లి మండలం మొఘ గ్రామం నందు పశు వైద్య మరియు పశు సంరక్షక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలి కుంట వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్ పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉచితంగా జరుగుతున్న టీకా అందరూ పశువులకు తీసుకొచ్చి టీకాలు వేయించి పశు పాలకులు పాల్గొని విజయవంతం చేశారని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో గాలికుంట వ్యాధినిరోధక టీకా వివరాలు ఆవులు 109 అలాగే ఎడ్లు 52 గేదెలు 45 దూడలు మరియు లేగలు 37 మొత్తం 240 రావడం జరిగింది, ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సిబ్బంది డాక్టర్ ఎం.వినీత్ కుమార్ మండల పశు వైద్యాధికారి డోంగ్లీ అలాగే సయ్యద్ మున్వీర్ అలీ పశువైద్య సహాయకులు,జి శేఖర్ దావకాన సాయకుడు, జి సైయాజీ గోపాలమిత్ర,జె నాగనాథ్ గోపాలమిత్ర, కె చంద్రశేఖర్ పశు మైత్రి మరియు మొఘ గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

అత్యాచారం కేసులో ఒకరి అరెస్టు..

- తప్పు చేస్తే జైలుకే..
- ఎస్పీ రాజేష్ చంద్ర

చట్టం ప్రతినిధి కామారెడ్డి ; మహిళపై కిరాతకంగా అత్యాచారానికి పాల్పడిన నిందితుడిని అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పీ వివరాలు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. పాల్వంచ మండలం ఫరీద్ పేట గ్రామానికి చెందిన ఓ మహిళ పత్తి చేను వద్ద పనులు చేసుకుంటుండగా గ్రామ శివారులో ఉన్న మణికంఠ రైస్ మిల్లులో పని చేసే వ్యక్తి వెనక నుంచి వచ్చి ఆమెపై దాడికి పాల్పడ్డాడు. అనంతరం పొదల్లోకి లాక్కెళ్లి అరవకుండా నోరు నొక్కి అత్యాచారానికి పాల్పడ్డాడని పోలీసులకు ఫిర్యాదు అందింది. విచారణ చేపట్టిన పోలీసులు.. రైస్ మిల్లులో పని చేస్తున్న 40 మంది వివరాలపై ఆరా తీశారు. ఈ 40 మందిలో కొంతమంది కనిపించలేదు.కాగా.. విచారణలో అత్యాచారం చేసిన వ్యక్తి బీహార్ చెందిన రాహుల్ కుమార్ గా గుర్తించారు. అయితే అతని ఫ్యామిలీ పంజాబ్ షిఫ్ట్ అయినట్టు తెలుసుకున్నారు. అత్యాచారం అనంతరం నిందితుడు పరారీలో ఉన్నాడు. అతడి ఆచూకీ కోసం కామారెడ్డి రూరల్, ఎల్లారెడ్డి, సీసీఎస్ సీఐలు, మాచారెడ్డి, దేవునిపల్లి, గాంధారి ఎస్సైలతో ఏడు బృందాలను ఏర్పాటు చేసి ఈ బృందాలను బీహార్, పంజాబ్, మహారాష్ట్రకు పంపించారు. నిందితుడు రాహుల్ మహారాష్ట్రలోని గొండియా పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులకు గురువారం దొరికాడు. అక్కడ మేజిస్ట్రేట్ ముందు అతడిని హాజరు పరిచి ఇక్కడకు తీసుకువచ్చారు.

*** ముసుగు వేసుకుని తిరిగిన నిందితుడు**

మహిళపై అత్యాచారం అనంతరం గ్రామస్థులో లేదా ఇతరులో వెంటనే పోలీసులకు వెంటనే ఫిర్యాదు చేసే అవకాశం ఉన్నా చేయలేదని ఎస్పీ అన్నారు. ఫిర్యాదు ఆలస్యంగా రావడంతో నిందితుడు పారిపోయాడని తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా నిందితుడు రాహుల్ మహారాష్ట్రలో ఉన్నాడని తెలుసుకున్న అనంతరం అతడి కోసం పోలీసులు గాలించారన్నారు. ఈ క్రమంలో నిందితుడు రాహుల్ పోలీసులకు దొరకకుండా ముఖంపై శాలువా కప్పుకునితిరుగుతున్నాడని వివరించారు. పేరు తప్ప ఏ వివరాలు లేని నిందితుడిని పట్టుకోవడం కష్టమైనా.. పోలీసులు అతడిని చాకచక్యంగా పట్టుకున్నారని వివరించారు.

వలస కార్మికుల డేటా సేకరిస్తాం

మహిళపై అత్యాచారం ఘటన తర్వాత వలస కూలీల వివరాలపై రాష్ట్రస్థాయిలో చర్చ వచ్చిందని ఎస్పీ తెలిపారు. ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి వలస వచ్చి పని చేస్తున్న వారి పూర్తి వివరాలు సంబందిత కాంట్రాక్టర్ వద్ద ఉంచాలన్నారు. ఫరీద్ పేట రైస్ మిల్లులో పనిచేసే రాహుల్ పేరు, ఊరు తప్ప ఇతర ఏ వివరాలు రైస్ మిల్లు యాజమాన్యం వద్ద లేవని వివరించారు. ప్రస్తుతం వారి డేటా సేకరించడం కోసం ఫార్మాట్ తయారు చేస్తున్నామని, తద్వారా కేసుల ఛేదనతో పాటు ఏదైనా అనుకోని ఘటన జరిగి కార్మికుడికి ఏదైనా జరిగితే కుటుంబ సభ్యులకు సమాచార అందించే అవకాశం ఉంటుందన్నారు. మహిళపై అత్యాచారానికి పాల్పడిన రాహుల్ను శనివారం కోర్టులో హాజరు పరిస్తామని.. ఇంకా విచారణ కొనసాగుతుందని ఎస్పీ తెలిపారు. రాహుల్ పై గతంలో ఎలాంటి కేసులు లేవన్నారు. అతని నుంచి ఒక గొలుసు, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకోవడం జరిగిందని చెప్పారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డి, కామారెడ్డి రూరల్ సీఐ రామన్, మాచారెడ్డి ఎస్సై అనిల్, గాంధారి ఎస్సై ఆంజనేయులు, సీసీఎస్ సీఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మోస్రా జిల్లా పరిషత్ పాఠశాలను పరిశీలించిన బోధన్ సబ్ కలెక్టర్

చట్టం న్యూస్ మోస్రా : నిజామాబాద్ జిల్లా మోస్రా మండల కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ పాఠశాలను బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో ఆకస్మికంగా తనిఖీ చేసి ఉపాధ్యాయుల అటెండర్ రిజిస్టర్ను తనిఖీ చేశారు. పాఠశాలలోని ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులు చదువుతున్నవ్ ప్రోగ్రెస్ ను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆరవ తరగతిలో కొంతమంది విద్యార్థులు చదువులో వెనుకబడి ఉండడాన్ని చూసి విద్యార్థులను మంచిగా చదివించాలని పాఠశాల ఉపాధ్యాయులకు సబ్ కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులతో పాటు విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవం

చట్టం / పరకాల ; పరకాల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్లో ఏఐటీయూసీ 106వ వ్యవస్థాపక దినోత్సవం కార్మికులు ఘనంగా నిర్వహించారు. అనంతరం హనుమకొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లంకదాసరి అశోక్ జెండావివిష్కరణ చేసి ఏఐటీయూసీ 1920లో ఏర్పడి పోరాటాల ఉద్యమాల చరిత్రలో 106వ అవతరణ దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా కార్మిక వర్గానికి ఆవిర్భవ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల డిమాండ్ లను ప్రభుత్వం నెరవేర్చాలని అన్ని విధాలుగా కార్మికులను ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కోగిల.శంకర్, కోట యాదగిరి, రేణిగుంట రాజయ్య,బొట్ల భద్రయ్య,మోరె రవి,శ్రీపతి కలనాయక్,సప్పిడి సాంబయ్య, తిక్క స్వామి,ఈర్ల ఐలయ్య, మామిడి జగన్ తదితరులు పాల్గొన్నారు.

మాచాపూర్‌లో ఎంపీడీవోకు ఘన సన్మానం

చట్టం / ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి మండలంలోని మాచాపూర్ గ్రామంలో శుక్రవారం ఎంపీడీవో తహేరా బేగం, ఎంపీఓ ప్రకాష్‌తో కలిసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాచాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నూతనంగా నియమితులైన ఎంపీడీవో తహేరా బేగంను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహేరా బేగం మాట్లాడుతూ, ప్రతి లబ్ధిదారు కుటుంబానికి ప్రభుత్వం అందిస్తున్న గృహ నిర్మాణం సమయానికి పూర్తి అవ్వాలనే దిశగా పర్యవేక్షణ కొనసాగిస్తాం అని తెలిపారు. సన్మాన కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కృష్ణమూర్తి, ఎల్లారెడ్డి మండల మైనార్టీ ఉపాధ్యక్షులు ఎం.డి. యాసిన్, గ్రామ అధ్యక్షుడు నోముల ప్రవీణ్, యూత్ ఉపాధ్యక్షులు బైరం రాజు, మాజీ సర్పంచ్ కె. నారా గౌడ్, సీనియర్ కార్యకర్తలు నీల పాండు, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

చట్టం / పరకాల ; పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు భారత ఉక్కు మహిళ, భారతదేశ మొట్టమొదటి మహిళ ప్రధాని, భారతరత్న ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ అభివృద్ధి, ఐక్యత, సామాజిక న్యాయం కోసం జీవితాన్ని అర్పించిన మహానేత ఇందిరా గాంధీ సేవలను స్మరించుకున్నారు. ఆమె చూపిన మార్గదర్శనం ఇప్పటికీ దేశ ప్రజలకు ప్రేరణగా నిలుస్తోందని అన్నారు.సమాజంలో సమానత్వం, మహిళా సాధికారతకు మార్గదర్శకురాలిగా నిలిచారు అని,దేశ ప్రజల హక్కుల కోసం చివరి వరకూ పోరాడిన నాయకురాలు ఇందిరా గాంధీ అన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి..

చట్టం / పరకాల ; ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామంలో ఇటీవలే మృతిచెందిన కొనకటి చందర్ రావు,సామల లక్ష్మి కుటుంబాలను శుక్రవారం రోజున పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం వారి మృతికిగల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్‌లో వర్ష ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన రేవూరి ప్రకాశ్ రెడ్డి

చట్టం / పరకాల ; గీసుగొండ &సంగెం మండలాల పరిధిలోని కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా నీట మునిగిన ప్రాంతాలను శుక్రవారం అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లోని వివిధ ప్రాంతాలను సందర్శించి,నీటి నిల్వల పరిస్థితిని సమీక్షించారు. అకాల వర్షాలకు కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో కోతకు గురైన రోడ్లను పరిశీలించారు. టెక్స్టైల్ పార్క్ రోడ్లపై రైతులు ఆరబోసిన మొక్కజొన్న పంట తడిసిన రైతులను ఎమ్మెల్యే పరామర్శించారు.అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతుల వివరాలను అధికారులు సమోదు చేయాలని, పంట నష్టాన్ని అంచనా వేయాలన్నారు. పంట నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల బిల్లు పంపిణీ చేసిన పోచారం

చట్టం న్యూస్ మోస్ర : నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని పోతంగల్, కోటగిరి, రుద్రూర్, వర్ని మండలాలకు చెందిన 57 డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల బిల్లులను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి వర్ని ఉమ్మడి మండలాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కులకర్ణి సురేష్ బాబా పాల్గొన్న పోతంగల్, కోటగిరి, రుద్రూర్, వర్ని మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, లబ్ధిదారులు, మండలాల వారిగా లబ్ధిదారుల వివరాలు. వర్ని మండలం పాత వర్ని, జలాల్ పూర్, జకోరా, SN పురం గ్రామాలకు చెందిన 24 డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారులకు రూ 82,41,056/, పోతంగల్ సుంకిని గ్రామానికి చెందిన 20 డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారులకు రూ 56,44,800/ కోటగిరి మండలం ఎక్లాస్పూర్ క్యాంప్ గ్రామానికి చెందిన 05 డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారులకు రూ 16,12,800/ రుద్రూర్ మండలం రాణంపల్లి గ్రామానికి చెందిన 8 డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారులకు రూ 24,18,474/ మొత్తం 57 డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారులకు రూ 1,79,17,130/ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

నవీపేట్ పోలీసుల ఆధ్వర్యంలో 2కే రన్

చట్టం నవీపేట్ : సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా నవీపేట్ ఎస్సై సిహెచ్ తిరుపతి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శివాజీ చౌక్ నుండి, అభంగపట్నం వరకు 2కె యూనిట్ రన్ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎస్ఐ తిరుపతి మాట్లాడుతూ చిన్న రాజ్యాలను ఐక్యం చేసిన మహనీయుడు, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని అన్నారు. ఆయన స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నవిపేట్ పోలీసులు, పలు పాఠశాల కు చెందిన విద్యార్థిని, విద్యార్థులు, యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సాంప్రదాయ శోభతో మెరిసిన వివాహ పత్రికా వేడుక

చట్టం / ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి మండలం తిమ్మారెడ్డి గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి కుమారుడి వివాహ ముహూర్త పత్రికా కార్యక్రమం శుక్రవారం వారి స్వగ్రామంలోనీ నివాసంలో సాంప్రదాయబద్ధంగా, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ నేతలు పెద్ద సంఖ్యలో హాజరై, శ్రీనివాస్ రెడ్డి కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో ఆధ్యాత్మిక, ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సామెల్, మాజీ సొసైటీ చైర్మన్ బోండ్ల సాయిలు, సొసైటీ డైరెక్టర్ సుఖేందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంజీవరెడ్డి, ఎల్లారెడ్డి మండల మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ గఫర్, మాజీ ఎంపీటీసీ షేఖావత్ అలీ మరియు సంతోష్, వెల్లుట్ల సంతోష్ కుమార్, పోసానిపల్లి లింగం, స్నేహితులు, బంధువులు తదితరులు పాల్గొని సాంప్రదాయ వివాహ పత్రికా వేడుకను విజయవంతం చేశారు.

భూములు కోల్పోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి : సిపిఐ డిమాండ్

- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సయ్యద్ సలీం

చట్టం అశ్వారావుపేట : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని సీతారామా ప్రాజెక్ట్ లో భూములు కోల్పోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు సయ్యద్ సలీం డిమాండ్ చేశారు. ఈరోజు అశ్వారావుపేట కేంద్రంలోని సయ్యద్ మియాజాని భవన్ (సిపిఐ ఆఫీసులో) జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూముల కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని ప్రభుత్వాలు హామీ ఇచ్చి గతంలో అవార్డ్ అయ్యి ఇన్ని సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు ఎంతోమంది గిరిజన, గిరిజనేతర పట్టా భూముల రైతులకు నష్టపరిహారం చెల్లించిన దాఖలాలు లేవని ఆయన అన్నారు. ఆ రైతులు బ్యాంకులలో రుణాలు తీసుకొని నానా అవస్థలు పడుతున్నారు అని అన్నారు. తిరుమలకుంట, ఆసుపాక, ఉసిర్లగూడెం లోని సర్వేనెంబర్ 621, 229 మరియు అనేక సర్వే నెంబర్లలో అనేకమంది రైతులకు నష్టపరిహారం అందలేదని ఆయన అన్నారు. తమకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందేలా న్యాయం జరిగేలా చూడాలని ఆ ప్రాంత రైతులు సిపిఐ ఆఫీసులో సలీం, మండల ఇన్చార్జ్ రామకృష్ణ కి ఈరోజు వినతి పత్రం ఇవ్వటం జరిగింది. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం ఎన్నిసార్లు వారి దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకున్న దాఖలాలు లేవనీ, ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి భూములు కోల్పోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లించాలని లేదంటే నష్టపోయిన రైతు రైతులందరినీ సమీకరించి పెద్ద ఎత్తున్న పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ అశ్వారావుపేట మండల ఇంచార్జ్ గన్నిన రామకృష్ణ, సిపిఐ అశ్వారావుపేట పట్టణ కార్యదర్శి నూకవరపు విజయ్ కాంత్, ఏఐవైఎఫ్ నాయకులు సయ్యద్ రజ్వీ, సిపిఐ నాయకులు భూక్యా వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ నాయకులు పి చిన్నారావు మరియు బాధిత రైతులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల సేవలు ఎన్నటికీ మరువలేనివి

- ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర రెడ్డి
- పోలీసుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ
- పోలీసు అమర వీరులకు ఘనంగా నివాళులు

చట్టం ఆర్మూర్: పోలీసు అమరవీరుల సేవలు ఎన్నటికీ మరువలేనివనీ ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర రెడ్డి అన్నారు. శుక్రవారం రోజు ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని పాత బస్టాండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాలలో భాగంగా ఆర్మూర్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సిఐ పి. సత్యనారాయణ గౌడ్, ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీనీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర రెడ్డి హాజరై ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అధికారుల సేవలు ఎప్పటికీ మరువలేనివని, వారిని స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అప్పారావు, ఏఎస్ఐ రాందాస్, పోలీసులు సిబ్బంది, విద్యార్థులు, యువకులు, తదితరులు ఉన్నారు.

అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టిన కారు : ఒకరు మృతి

చట్టం అశ్వారావుపేట : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలోఒకరు మృతి చెందారు. పట్వారి గూడెం సమీపంలో కారు అదుపుతప్పి చెట్టును ఢీకొనడంతో ఈ దుర్ఘటన జరిగింది. ఈ ప్రమాదంలోఒకరు అక్కడికక్క డేమరణించగా, మరి కొంతమంది గాయపడ్డారు. గాయపడిన వారిని వెంటనే దమ్మపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్న దర్యాప్తు చేపట్టారు.

సహకార సొసైటీని సందర్శించిన బోధన్ సబ్ కలెక్టర్

చట్టం న్యూస్ మోస్రా : నిజామాబాద్ జిల్లా మోస్రా మండల కేంద్రంలోని సహకార సొసైటీలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో మోస్రా సహకార సంఘం తనిఖీ చేసి సీఈఓ ని ఖరీఫ్ పంట గురించి తెలుసుకున్నారు. ఇప్పటి వరకి 75 శాతం వడ్లను ప్రభుత్వ కాటాల ద్వారా ప్రభుత్వం అలాట్మెంట్ చేసిన రైస్ మిల్లకి పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు మిగిలిన 25 శాతం వడ్లు కల్లాల దగ్గర రైతులు ఎండబోసి ఉన్నారని వారం పది రోజుల్లో మొత్తం వడ్లను కాంటా చేసి ఇవ్వనున్నట్లు సీఈఓ శంకర్ గౌడ్ సబ్ కలెక్టర్కు వివరించారు. రైతులు ప్రభుత్వానికి ఇచ్చిన వడ్ల డబ్బులు వారి యొక్క ఖాతాలలో తొందరగా పడేటట్లు చూడాలని సబ్ కలెక్టర్ సీఈఓ కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహకార సొసైటీ చైర్మన్ గుత్ప జగన్మోహన్ రెడ్డి, సొసైటీ సిబ్బంది, గ్రామానికి చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్‌కు ఆద్యుడుహెన్రీ డునాంట్

ప్రజల సమస్యలను తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుంది. ప్రభుత్వాలతో పాటు అనేక స్వచ్ఛంద సంస్థలు కూడా ప్రజల కోసం నిరంతరం పనిచేస్తుంటాయి. అటువంటి వాటిల్లో రెడ్ క్రాస్ ఒకటి. 1895వ సంవత్సరంలో ఫ్రాంకోసార్డియన్ కూటమికి, ఆస్ట్రియా సామ్రాజ్యవాద సైనిక దళాలకు మధ్య జరిగిన యుద్ధంలో దాదాపు 40 వేలమంది సైనికులు అసువులు బాయగా, వేలాది మంది గాయపడ్డారు. ఈ యుద్ధంలో గాయపడ్డ క్షతగాత్రులను ఆదుకుని, వారికి సేవలందించేందుకు అప్పట్లో స్విట్జర్లాండ్‌కు చెందిన హెన్రీ డునాంట్ అనే వ్యక్తి ముందుకొచ్చారు. ఆ సంఘటన తరువాత... తానే ఇలాంటి వారికోసం ఓ సేవాసంస్థను ఎందుకు స్థాపించకూడదని ఆలోచనలో పడ్డాడు హెన్రీ డునాంట్. యుద్ధాలు లేదా ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు తీవ్రంగా నష్టపోయిన వారిని ఆదుకుని వారికి ఆసరాగా నిలవడం కోసం ప్రత్యేకంగా ఏర్పాటైన సంస్థే "రెడ్‌క్రాస్ సొసైటీ".యుద్ధం వద్దు, శాంతి కావాలి అన్నది రెడ్‌క్రాస్ ఆకాంక్ష. దేశ దేశాల మధ్య యుద్ధాలు, అంతర్యుద్ధాలు, హత్యలు, కలహాలతో సతమతమవుతున్న సమయంలో ఈ ప్రపంచంలో ఈ ఉద్యమం ఏర్పడింది. చిన్న చిన్న విషయాలలోనే పెద్ద విషయాలు దాగివుంటాయి. అక్కడనుండే గొప్ప గొప్ప ఉద్యమాలు ఆవిర్భవిస్తాయి అనే విషయాన్ని రుజువు చేసారు కారుణ్యమూర్తి, కర్తవ్య దీక్షాపరుడు అయిన హెన్రీ డ్యూనాంట్. ఆనాడు ఈయన ప్రారంభించిన యుద్ధ క్షతగాత్రుల సహాయ కార్యక్రమం శాఖోపశాఖలుగా విస్తరిల్లింది. అతని ఆలోచనల ఫలితంగా ఏర్పడిన సంస్థే ఈ రెడ్‌క్రాస్ ఇంటర్నేషనల్ సొసైటీ. అంతర్జాతీయ స్థాయిలో ఏర్పాటైన ఈ సంస్థ ఇప్పుడు దాదాపు అన్నిరకాల సేవా కార్యకలాపాలను నిర్వహిస్తోంది.1934లో టోక్యోలో జరిగిన 15వ అంతర్జాతీయసదస్సులో రెడ్‌క్రాస్ ట్రూస్ సూత్రాలను ఆమోదించి, వాటిని ప్రపంచవ్యాప్తంగా అనేక ప్రాంతాకు వర్తించేలా అమలుచేశారు. అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సొసైటీ వ్యవస్థాపకుడు జాన్ హెన్రీడూన్ హంట్ జయంతిని ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవంగా జరుపుకునే ప్రతిపాదన 1948, మే 8న ఆమోదించబడింది. డ్యూనాంట్ స్విట్జర్‌లాండ్ దేశస్థుడు కనుక అతని గౌరవార్థం ఆ దేశపు జండారంగులను తల్లక్రిందులు చేసి తెల్ల జెండాపై ఎర్రక్రాసును రెడ్‌క్రాస్ గుర్తుగా ఆ కొత్త జెండాను రూపొందించారు. నోబెల్ శాంతి బహుమానం ప్రారంభించగానే 1901లో నోబెల్ బహుమతిని డ్యూనాంట్‌కు ఇవ్వడం జరిగింది. అంతేకాక 1963లో రెడ్‌క్రాస్ శతజయంతి సందర్భంగా నోబెల్ శాంతి బహుమానాన్ని రెడ్‌క్రాస్ సొసైటీకి ఇచ్చి గౌరవించారు.ఆయన 1910అక్టోబర్ 30న చనిపోయారు. ఈనాడు వందకుపైగా దేశాలు రెడ్‌క్రాస్‌లో భాగస్వాములు అయ్యాయి. అనేక అరబ్ దేశాలలో రెడ్‌క్రాస్ గుర్తు తెల్లజెండాపై ఎర్రని చంద్రవంకగా మారింది. ఇరాన్‌లో రెడ్‌క్రాస్ ఎర్రని సింహం, సూర్యునిగా రూపొందింది. మానవతా దృష్టితో ప్రారంభమైన ఈ రెడ్‌క్రాస్ ఉద్యమంలో స్కూళ్ళు, కాలేజీలుభాగస్వామ్యమయ్యాయి. రెడ్‌క్రాస్ ఒకనైతిక శక్తి. యుద్ధ మేఘాలు కారుమబ్బులాగా వస్తూవుంటే, రెడ్‌క్రాస్ చీకట్లో కాంతిరేక లాగా మెరుస్తోంది.

కామిడి సతీష్ రెడ్డి భూపాల్ పల్లి జిల్లా

జల సంచాయి–జనభాగదారి పథకంపై కలెక్టర్ సమీక్ష .. నిర్లక్ష్యంపై ఆగ్రహం

- ప్రతి గ్రామంలో జల సంరక్షణ పనులు వేగవంతం చేయాలి
- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సీన్ నారాయణరెడ్డి కలెక్టర్ ఆదేశాలు

చట్టం, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి:– జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అమలవుతున్న జల సంచాయి-జన భాగదారి పథకంలో ఆయా మండలాలకు నిర్దేశించిన లక్ష్యాలను తక్షణమే పూర్తి చేయాలని, లేకపోతే తగిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి హెచ్చరించారు.శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో గూగుల్ మీట్ ద్వారా ఎంపిఓలు, ఏపీవోలు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్లతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రతి గ్రామంలో 10 మ్యాజిక్ సోక్ కిట్స్, కమ్యూనిటీ సోక్ పిట్స్, బోర్‌వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్లు, రూఫ్‌టాప్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు నిర్ణయించి వాటికి సంబంధించిన అంచనాలను గత సమావేశంలోనే సూచించినా ఇంకా కొన్ని మండలాల్లో పురోగతి లేకపోవడం విచారకరమని అన్నారు .ఈ పథకంలో సూచించిన విధంగా రెండు రోజుల్లోపే గ్రామాల వారీగా గుర్తింపులు పూర్తి చేసి అంచనాలను సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పథకం అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డీ ఆర్‌డీ ఓ పీడీ ఎల్.శ్రీలత, అదనపు పీడీ సుభాషిని, ఎంపిఓలు, ఏపీవోలు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

దేశ సమగ్రత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

SARDAR@150
UN

పోలీసుల ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ

చట్టం అశ్వారావుపేట : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పట్టణంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా శుక్రవారం అశ్వారావుపేట పోలీసుల ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ నిర్వహించారు. రింగ్ సెంటర్ నుంచి రెండు కిలోమీటర్ల దూరం వరకు సాగిన ఈ పరుగును సిఐ నాగరాజు రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఎస్సై యాయతి రాజు, ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఐక్యత సందేశాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించండి : ఎమ్మెల్యే జారే

- దళారుల చేతిలో మోసపోవద్దు

చట్టం అశ్వారావుపేట : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం (ఖరీఫ్ 202526) ను ఈ రోజు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతు సంక్షేమమే ప్రభుత్వానికి ప్రాధాన్యం అన్నారు. ప్రతి రైతు కష్టపడి పండించిన ప్రతి గింజను ప్రభుత్వం తగిన మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని తెలిపారు. సన్న రకం వరి ధాన్యానికి క్వింటాల్కు 500/బోనస్ అందజేస్తుందని తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళన లేకుండా తమ పంటను సమీప కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రాల ద్వారా రైతులకు తగిన సదుపాయాలు కల్పించబడతాయని ధాన్యం తూకం చెల్లింపులు పారదర్శకంగా జరుగుతాయని పేర్కొన్నారు. దళారుల చేతిలో మోసపోవద్దని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, మార్కెట్ కమిటీ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి

చట్టం, బోథ్ : భారీ వర్షాల వల్ల ఇండ్లు కూలిపోయిన, పాక్షికంగా నష్టపోయిన టువంటి బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలబడుతుందని పూర్తిగా ఇల్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే అవకాశం ఉందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి తెలిపారు. వర్షాకాలంలో భారీ వర్షాల వల్ల నష్టపోయిన బోథ్,సోనాల, నేరడిగొండ, బజార్హత్నూర్, ఇచ్చోడ, గుడిహత్నూర్, సిరికొండ (బోథ్ నియోజకవర్గం) కూ సంబంధించిన 30 మంది బాధితులకు 4,22,400.00(నాలుగు లక్షల ఇరవై రెండు వేల నాలుగు వందల రూపాయలు) నిధులు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, పంట నష్టానికి సంబంధించిన నిధులు కూడా మంజూరయ్యే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.

మార్కెట్లో వ్యర్థాలు తొలగింపు

చట్టం, బోథ్ : బోథ్ వ్యవసాయ మార్కెట్లో పేరుకుపోయిన చెత్త వ్యర్థాలను బ్లేడ్ ట్రాక్టర్ సహాయంతో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది కలగనదని ఆలోచనతో, మార్కెట్ పరిసరాలను శుభ్రపరచడం జరిగిందని, మార్కెట్లో అన్ని మౌలిక వసతులు కల్పించడానికి సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, పిఎసిఎస్ డైరెక్టర్ చట్ల ఉమేష్, యువ నాయకులు అలపాటి అచ్యుతానంద రెడ్డి పాల్గొన్నారు.

తరలిపోయిన ప్రతి కార్యాలయాన్ని వెనక్కి తీసుకొస్తాం

- బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి

చట్టం, బోథ్: బోథ్ నియోజకవర్గ కేంద్రం నుంచి తరలిపోయిన కార్యాలయాలను, విద్యాసంస్థలను తిరిగి తీసుకువస్తామని, సకల సౌకర్యాలతో నూతన భవనాలు నిర్మిస్తామని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి తెలిపారు. పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయం, గృహ నిర్మాణ సంస్థ కార్యాలయం నమూనా ఇందిరమ్మ ఇంటిలో కొనసాగుతాయని, త్వరలోనే ఉప కోశాధికారి కార్యాలయం (STO) కార్యాలయానికి నిధులు మంజూరు అయ్యే అవకాశం ఉందని, ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయానికి అద్దె భవనాన్ని వెతుకుతున్నామని త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ డివిజన్ ఏర్పాటుచేస్తుతుందని తెలిపారు. దీనికి సహకరిస్తున్న బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ అడే గజేందర్, మాజీ పార్లమెంట్ సభ్యులు సోయం బాబూరావు, జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, పిఎసిఎస్ డైరెక్టర్ చట్ల ఉమేష్, యువ నాయకులు అలపాటి అచ్యుతానంద రెడ్డి పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ధర్మపురి సంజయ్

- పంచ ముఖి మున్నూరు కాపు సంఘం శుభాకాంక్షలు

చట్టం, నిజామాబాద్ ప్రతినిధి : మున్నూరు కాపు సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ధర్మపురి సంజయ్‌కు పంచ ముఖి మున్నూరు కాపు సంఘం సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం వినాయక నగర్‌లోని బస్వా గార్డెన్‌లో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూల బొకే అందజేసి అభినందనలు తెలిపారు. సంఘం బలోపేతం కోసం గతంలోనూ సమర్థవంతంగా పనిచేసిన ధర్మపురి సంజయ్ మళ్లీ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకోవడం సంఘానికి గర్వకారణమని సభ్యులు తెలిపారు. పంచ ముఖి మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు హరి దాస్ సాయి రెడ్డి మాట్లాడుతూ, "సంజయ్ నాయకత్వంలో సంఘం మరింత శక్తివంతంగా ముందుకు సాగుతుందనే నమ్మకం ఉంది" అని అన్నారు. ఈ సందర్భంగా సభ్యులు సంఘ ఐక్యత, అభివృద్ధి, మరియు యువత పాత్రపై చర్చించారు. కార్యక్రమంలో ఆకుల శ్రీశైలం, లడ్డు శంకర్, బొబ్బిలి కిషన్, రవీందర్, పోతన్న, ధర్మేందర్, మారుతి, శ్రీనివాస్, రవి, రమేష్, ముత్యం, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు... నిడమానూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం

నాగార్జునసాగర్: మండలంలోని నందికోండవారిగూడెం గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం నిడమానూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలన్ని దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యపు ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని తెలియజేశారు.అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఎటువంటి ఇబ్బంది కలుగకూడదని రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఖరీఫ్ పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు.రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని రైతులు దళారులకు తక్కువ ధరకు అమ్ముకుని నష్టపోకూడదని రైతులు తాలు,పొల్లు లేకుండా దాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే ప్రభుత్వ మద్దతు ధర ..ఏ1ధర 2389.బి రకం ధర 2369లు పొందాలని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి

చట్టం రామగుండం : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమాజిగూడ డివిజన్ పరిధిలోని ఎల్లారెడ్డిగూడ ప్రాంతంలోని 290, 291 బూత్‌లలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్, స్థానిక నాయకులతో కలిసి డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. బూత్ అధ్యక్షులతో కలిసి ప్రతి ఒక్కరు కష్టపడాలి మనం చేస్తున్న అభివృద్ధి ప్రజలకు తెలియజేయాలి అన్నారు.. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ... ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా వేగంగా సాగుతోందని తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తోందని, సన్న బియ్యం పంపిణీ, నూతన రేషన్ కార్డుల జారీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ₹500కి గ్యాస్ సిలిండర్, మహిళా సంఘాలకు సున్నా వడ్డీ రుణాలు, మహిళామణులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఉద్యోగాల భర్తీ వంటి పథకాలు ప్రజల కోసం విజయవంతంగా అమలు చేస్తున్నామని వివరించారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు అత్యవసరమని, అభివృద్ధి యాత్ర కొనసాగాలంటే ప్రతి ఓటరు హస్తం గుర్తుకు ఓటు వేసి నవీన్ యాదవ్ ని గెలిపించాలి అని పిలుపునిచ్చారు. నవంబర్ 11న జరగబోయే ఉపఎన్నికల్లో సీరియల్ నెంబర్ 02 పై మీ అమూల్యమైన ఓటు వేసి నవీన్ యాదవ్ ని ఆశీర్వదించండి అని రాజ్ ఠాకూర్ ప్రజలను కోరారు.

ఫీజు రీయింబర్స్ చెల్లించాలని ఎమ్మెల్యే క్యాంప్ ను ముట్టడించిన ఏబీవీపీ నేతలు

- ఏబీవీపీ నేతల నిరసనతో... అక్రమ అరెస్టులు
- అక్రమ అరెస్టులతో తమ ఉద్యమాన్ని ఆపలేరు. ఏబీవీపీ నేతలు

చట్టం, షాద్ నగర్ ప్రతినిధి: – షాద్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద శుక్రవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో ఫీజు రియంబర్స్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని నిరసన వ్యక్తం చేస్తూ విద్యార్థి సంఘాలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా శంషాబాద్ జిల్లా కన్వీనర్ ధార పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ...రాష్ట్ర వ్యాప్తంగా 8,500 కోట్ల రూపాయల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. రెండు సంవత్సరాలు గడిచినా ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా విడుదల చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడం లేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. టౌన్ కార్యదర్శి పాత్లావత్ నవీన్ నాయక్ మాట్లాడుతూ...స్కాలర్‌షిప్ ప్రభుత్వ బిక్ష కాదు, ఇది విద్యార్థుల హక్కు. ఈ హక్కును కాదనడం ప్రభుత్వ తీరును ప్రతిబింబిస్తోందన్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడితే మరోసారి ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు.ఇక మరోవైపు ఏబీవీపీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కార్యాలయం ఎదుట విద్యార్థులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ...ఫీజు బకాయిలు చెల్లించమంటే విద్యార్థులపై అక్రమ అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికి అవమానం. ప్రభుత్వం విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తూ విద్యార్థుల భవిష్యత్తును చీకటిలోకి నెట్టివేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.8,500 కోట్ల బకాయిలు విడుదల చేయక ఆలస్యం చేస్తున్న ప్రభుత్వాన్ని గట్టిగా తప్పుబట్టారు.ప్రజా పాలనలో నిరసన తెలిపే హక్కు కూడా లేకుండా పోయిందా? విద్యార్థుల జీవితాలతో ఆటలాడితే తీవ్రమైన పరిణామాలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులపై నిర్లక్ష్య వైఖరిని విరమించి, స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చందు, విజయ్, రామ్, చరణ్, భరత్, సాయి, రిషిత, నిఖిత, జశ్వంత్, సంతోష్, రమేష్, రాజేందర్, మనోజ్, పవన్ కళ్యాణ్, కోమల్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమమే ప్రధాన ధ్యేయం

- టిడబ్ల్యూజేఎఫ్ షాద్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ స్పష్టం
- టియుడబ్ల్యూజేఎఫ్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ ఎంపిక

చట్టం, షాద్ నగర్ ప్రతినిధి: – తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) షాద్‌నగర్ నియోజకవర్గానికి చెందిన ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ ఎన్నికలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ఆంజనేయులు గౌడ్ (ప్రైమ్ 9) అధ్యక్షుడిగా, సాయినాథ్ రెడ్డి (ఆర్ టీవీ) ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, ఖాజా సోహెల్, గౌరవ అధ్యక్షులుగా రాజేష్ (రాజ్ న్యూస్), కోశాధికారులుగా జగన్, కృష్ణ, 0యాజ్ లు ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా ఆవుల రమేష్, విష్ణు, షకీల్, రవితేజ; సలహాదారులుగా మొయిజ్, మచ్చేందర్, కార్యవర్గ సభ్యులుగా శ్రీకాంత్, మాజీద్, గిరిబాబు, మల్లేష్, మురళి, ఇక్బాల్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు, సీనియర్ జర్నలిస్టు ఖాజా పాషా (కేపీ), డివిజన్ అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, ఎండి సలీం కొత్త కమిటీకి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. డివిజన్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ...జర్నలిస్టుల సంక్షేమమే టిడబ్ల్యూజేఎఫ్ ప్రధాన ధ్యేయం. మీడియా వర్గాల ఐక్యతతోనే మన సమస్యలు పరిష్కారం అవుతాయి. జర్నలిస్టులకు అండగా నిలబడి, వారికి అవసరమైన సహకారం అందించడానికి ఫెడరేషన్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు.ఎలక్ట్రానిక్ మీడియా అభివృద్ధికి ఫెడరేషన్ పూర్తిస్థాయి చర్యలు తీసుకుంటుందని ఆయన స్ఫూర్తివంతంగా స్పష్టం చేశారు. ప్రజా సమస్యలను వెలికి తీయడంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని, ప్రజా ప్రయోజనాల కోసం సత్యాన్ని వెలుగులోకి తేవడం జర్నలిస్టుల సామాజిక బాధ్యతగా గుర్తించాలని సూచించారు. రాబోయే రోజుల్లో జర్నలిస్టుల సంక్షేమ నిధి, బీమా సదుపాయాలు, శిక్షణా కార్యక్రమాలు వంటి అంశాలపై ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు రాఘవేందర్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ ఎన్నికలు మీడియా సోదరుల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేస్తాయని, ఐక్యతతో ముందుకు సాగి సమాజానికి సేవ చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలి : అదనపు ఎస్పీ ఎస్ మహేందర్

- పదవీ విరమణ చేసిన హెడ్ కానిస్టేబుల్ సైదోద్దీన్ ఘన వీడ్కోలు

చట్టం మెదక్ ప్రతినిధి : మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో, పదవీ విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్ ఎండీ. సైదోద్దీన్ ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్, సైదోద్దీన్ శాలువాతో సత్కరించి, సన్మాన పత్రం మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ మాట్లాడుతూ, "పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం అంకితభావంతో, నిబద్ధతతో సేవలందించిన హెడ్ కానిస్టేబుల్ ఎండీ. సైదోద్దీన్ అందరి మన్ననలను పొందారు. విధి నిర్వర్తనలో నిజాయితీగా, క్రమశిక్షణతో పనిచేయడం ద్వారా సహచరులకు ఆదర్శంగా నిలిచారు అని అభినందించారు. అలాగే ఆయన మాట్లాడుతూ, "పోలీసు ఉద్యోగం ఒక సేవామార్గం. విధి నిర్వర్తనలో పగలనక రాత్రనక, పండుగల సమయంలో కూడా కుటుంబ సభ్యులను దూరంగా ఉంచి సమాజ రక్షణ కోసం పనిచేయడం ఒక గొప్ప త్యాగం. పదవీ విరమణ అనేది వృత్తి నుంచి మాత్రమే, కానీ వ్యక్తిత్వం నుంచి కాదు. రిటైర్ అయిన తర్వాత కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా జీవితాన్ని గడపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూన్నని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఆర్ డియస్పి రంగా నాయక్ , ఆర్ ఐ రామకృష్ణ, ఆర్ ఎసై లు భవాని కుమార్, మహిపాల్, సుభాష్, హరీష్ రెడ్డి, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

హలోవిన్స్ డే సెలబ్రేషన్స్

చట్టం ఆర్మూర్: ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో గల స్మైల్స్ ద స్కూల్లో శుక్రవారం రోజు హలోవిన్స్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు అందరూ వివిధ వేషధారణలో కాస్టమ్స్, మాస్క్లు పెట్టుకుని పండుగలా సెలబ్రేట్ చేశారు. ఒక్కరికి ఒకరు ట్రీట్ ఇచ్చుకుంటూ ఫుడ్ ఎక్స్చేంజ్ చేసుకుంటూ ఎంజాయ్ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ హలోవ్స్ డే ప్రతి ఏటా 31 అక్టోబర్ రోజున జరుపుతారు అన్నారు. వింటర్ సీజన్ ప్రారంభంలో జరుపుతారు హలోవ్స్ డే ద్వారా పిల్లలలో ఉన్న భయాన్నీ తీసివేయడానికి ఈ యొక్క సెలబ్రేషన్ జరుపుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ ప్రిన్సిపల్ షబానాగౌహర్, డైరెక్టర్ రఫీగౌహర్, స్టూడెంట్స్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

టాక్లిలో అంగన్వాడీల గాజుల సందడి

చట్టం, ముధోల్ : నిర్మల్ జిల్లా బాసర మండలం టాక్లి గ్రామంలో శుక్రవారం బాసర సెక్టర్ కు చెందిన అంగన్వాడీ టీచర్లుకు ముధోల్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని సరోజిని ఆధ్వర్యంలో ప్రాజెక్టు సమావేశం నిర్వహించగా అనంతరం, సామూహికంగా, అంగన్వాడి టీచర్లు ఆనంద ఉత్సవంతో అందరూ కల్సి మెల్సి పండుగను జరుపుకున్నారు. ఈ నేపథ్యంలో వినూత్నంగా ఈ సంవత్సరం వదిన మరదలు ఒకరి నొకరు చేతులకు మెహేంది పెట్టుకొని గాజులు వేసుకోవడం, సహజమే అయితే, నూతనంగా గాజుల పండుగ జరుపుకోవడంతో బాసర మండల పరిధిలోని టాక్లి గ్రామంలో అంగన్వాడీ టీచర్లు అందరూ సామూహికంగా కలిసి నూతన వస్త్రాలు ధరించి అంతకుముందు ఒకరినొకరు మెహేంది, వేసుకొని అనంతరం నూతన గాజులు పెట్టుకొని డీజే సౌండ్ మధ్య ఆటపాటలతో నృత్యాలు చేశారు. దీనితో అంగన్వాడి టీచర్లు అందరూ కలిసి సందడిగా గాజుల పండుగ జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, అంగన్వాడీ టీచర్లు తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రాంతంలో అక్కడక్కడ ప్రదేశాలను బట్టి ఇలాంటి పండుగ జరుపుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందని మేము కూడా ఈ పండుగను జరుపుకోవడంలో చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ పండుగ యొక్క ఉద్దేశం, అది మగవాళ్లకు కుటుంబ సభ్యులకు అందరూ... సుఖశాంతులతో ఉండాలని కోరుతూ అదేవిధంగా చిన్న పాపలతో పాటు ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి ఉండలని ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముధోల్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని సరోజిని, పోషన్ అభియాన్ కోఆర్డినేటర్ రోజా, బాసర మండల టీచర్స్ యూనియన్ అధ్యక్షులు, రజియా బేగం, ద్రౌపతి, డి, ప్రేమల, యు. ప్రేమల, పోసాని, సరిత, సకిన, శాహీన్, లక్ష్మి, శోభ, అరుణ, సుమలత, భారత్ భాయి, విజ్జు తాయి, సంగు బాయి, శోభ, రత్నమాల, లలిత, ఈశ్వారి, నాగబాయి, శామల, కుస్మా, సుమన్, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం విజయవంతం

చట్టం మెదక్ ప్రతినిధి : జాతీయ ఐక్యత దినోత్సవం (అక్టోబర్ 31) సందర్భంగా, సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈరోజు మెదక్లో ఉదయం నిర్వహించిన 2K రన్ లో స్థానిక యువత, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది, అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సుమారు 300 మంది పాల్గొన్న ఈ పరుగు కార్యక్రమాన్ని మెదక్ అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ రన్ బోధన్ చౌరస్తా నుండి ప్రారంభమై పట్టణంలోని రాందాస్ చౌరస్తా వద్ద ముగిసింది. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ, కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల ధనమానప్రాణ రక్షణ కోసం పోలీస్ యంత్రాంగం అహర్నిశలు కృషి చేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన విద్యార్థులు, యువత, అధికారులు, పోలీస్ సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ డియస్పి. ప్రసన్న కుమార్ ఏఆర్ డియస్పి రంగా నాయక్ సీఐ లు. సందీప్ రెడ్డి, కృష్ణ మూర్తి, మహేష్, రాజా శేఖర్ రెడ్డి, జర్జ్, శైలందర్, ఎసైలు సిబ్బంది, విద్యార్థులు భారీగా పాల్గొన్నారు.

పట్టణంలోనీ పలు వార్డులో పర్యటించిన వినయ్ రెడ్డి

చట్టం ఆర్మూర్: ఆర్మూర్ మున్సిపల్ పట్టణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు సీతక్క, తెలంగాణ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మాజీ మంత్రివర్యులు బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి, సహకారంతో పట్టణానికి టియుఎఫ్ఐడిసి నిధుల కింద సుమారు 47 కోట్లు, యుఐడిఎఫ్ కింద 18 కోట్ల 70 లక్షలు, మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి 4 కోట్ల రూపాయల నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది. ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కి ధన్యవాదాలు తెలియజేసిన ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి. ఈ నిధులలో భాగంగా ఆర్మూర్ పట్టణ పరిధిలోని 7వ వార్డులో మోడల్ స్కూల్, కేజీబీవీ స్కూల్, మైనారిటీ స్కూల్, తిరుమల కాలనీలలో తిరిగి స్థానిక సమస్యలు రోడ్లను, డ్రైనేజీలను నిర్మించడానికి కాలనీ వాసులతో కలిసి తిరిగారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సాయి బాబా గౌడ్, ఆర్మూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ పండిత్ పవన్, మాజి మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్ను భాయ్, కౌన్సిలర్ లు ఈట్టేడి నర్సారెడ్డి, శాల ప్రసాద్, విజయ్ ఆగర్వాల్, సీనియర్ నాయకులు ఖందేశ్ శ్రీనివాస్, నటరాజ్, సాయినాథ్, డిష్ రాము, అజ్జు భాయ్, భూమన్న తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల వారోత్సవాల భాగంగా జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్

చట్టం మెదక్ ప్రతినిధి : పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ఈ రోజు మెదక్ పట్టణంలోని పి.ఎస్.ఆర్. స్టేడియంలో జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ ఓపెన్ టోర్నమెంట్ (మెన్ & విమెన్ కేటగిరీలు, 40 సంవత్సరాల పైబడిన వయసు వారు) ఘనంగా నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పోలీస్ అమర వీరుల వారోత్సవం" అనేది తమ ప్రాణాలను త్యాగం చేసి ప్రజల భద్రత కోసం కృషి చేసిన పోలీస్ అమరవీరుల జ్

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి

▶ **జిల్లా బిజెపి అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్**

చట్టం మెదక్ ప్రతినిధి : మెదక్ పట్టణంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధామల్లేష్ గౌడ్ ఆధ్వర్యం లో సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్ర వెల్కమ్ బోర్డు వద్ద ప్రారంభమై రాందాస్ చౌరస్తా వరకు కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధామల్లేష్ గౌడ్ మాట్లాడుతూ, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ చరిత్రలో మహనీయులైన నేతలను ప్రజలకు, ప్రపంచానికి పరిచయం చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. ఆ కార్యక్రమాలలో భాగంగా సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని ఘనంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. తెలంగాణకు నిజమైన స్వతంత్రం రావడానికి సర్దార్ పటేల్ చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. హైదరాబాదు విముక్తి సంగ్రామంలో ఆయన తీసుకున్న ఆపరేషన్ పోలో నిర్ణయం వల్లే ప్రజలకు నిజమైన స్వేచ్ఛ లభించిందని చెప్పారు. సర్దార్ పటేల్ ఆశయాలు దేశ అభివృద్ధికి మార్గదర్శకమని, ఆయన విగ్రహం దేశ గౌరవానికి ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్ల రంజిత్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగి రాములు, జనగామ ప్రబారి నందా రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ గౌడ్, రాజేందర్, జిల్లా కార్యదర్శి బాదే బాలరాజు, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ఎల్.ఎన్.రెడ్డి, విజయ్ కుమార్, జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు సతీష్, సోషల్ మీడియా కన్వీనర్ సంగీత, జిల్లా నాయకులు శ్రీనివాస్ గౌడ్, లోకేష్, ముక్క సుధాకర్, వేణు, బిజెవైఎం అసెంబ్లీ కన్వీనర్ సాయి కంచం కుమార్, మండల అధ్యక్షులు బెండే వీణ, సంతోష్ చారి, నవీన్ గౌడ్, శ్రీనివాస్, చంద్రశేఖర్, మండల ప్రధాన కార్యదర్శులు సంగసని రాజు, శ్యామ్ భూషణం, సాయి నరేందర్, సురేందర్ గౌడ్, కుమార్ నాయక్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు సర్దార్ పటేల్ విగ్రహానికి పూలమాలలు అర్పించి ఆయన సేవలను స్మరించారు. కార్యక్రమం ఉత్సాహంగా సాగి, బీజేపీ కార్యకర్తలు "జై సర్దార్ పటేల్", "జై భారత్" నినాదాలతో ఉత్సాహాన్ని నింపారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు చిరస్మరణీయం

▶ **ప్రిన్సిపాల్ డా. ఇ. లక్ష్మీనారాయణ**

చట్టం / ఎల్లారెడ్డి : సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు చిరస్మరణీయం అని ప్రిన్సిపాల్ డా. ఇ. లక్ష్మీనారాయణ అన్నారు. భారత తొలి ఉప ప్రధానమంత్రి ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా శుక్రవారం ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏక్తా దివాస్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని ఆయన చిత్రపటానికి పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఇ. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సర్దార్ పటేల్ జీవిత చరిత్ర దేశ యువతకు శాశ్వత స్ఫూర్తి. ఆయన కృషి వల్లే దేశ సమగ్రత సాధ్యమైందని, విద్యార్థులు ఆయన ఆదర్శాలను అనుసరించాలని పిలుపునిచ్చారు. కళాశాల ఐక్యఏసి కన్వీనర్ డా. వి. శంకరయ్య మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ సంస్థానాల విలీనంలో చేసిన అజరామరమైన సేవలు దేశ చరిత్రలో చిరస్మరణీయమైనవి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. ఎం. చంద్రకాంత్, టీఎస్‌కేఎస్‌ఈ ఇన్‌చార్జ్ శివకుమార్, నాగనీక సైన్స్ ఇన్‌చార్జ్ డా. బి.అరుణ్ కుమార్, అధ్యాపకులు ఎ. ప్రభాకర్ రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఎస్. చంద్రకాంత్, రాణి, డా. బి. గంగారెడ్డి, డా. గోదావరి, శశిధర్, సంతోష్, కృష్ణ ప్రసాద్, సంగీత, స్వప్న, మోహిన్, కిరణ్ కుమార్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ ప్రచారంలో షబ్బీర్ అలీ

చట్టం ప్రతినిధి కామారెడ్డి : ఎర్రగడ్డలోని పలు డివిజన్ లలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, పలువురు నాయకులతో కలిసి శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి అనూహ్య స్పందన. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గుర్తు చేతి గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి నవీన్ యాదవ్ ని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం చేయడం జరిగింది. ప్రచారానికి వెళ్లి తమ ఓటు తప్పకుండా నవీన్ యాదవ్ కే వేసి తమ నియోజకవర్గం అభివృద్ధి చేసుకోవాలని కోరారు. షబ్బీర్ అలీతోపాటు ఆయన తనయుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఇలియాస్ తదితరులు ఉన్నారు.

డిగ్రీ కళాశాలలో పొదుపు పాఠాలు నేర్పిన వర్‌క్‌షాప్..!

చట్టం / ఎల్లారెడ్డి : ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎల్లారెడ్డిలో శుక్రవారం ఫైనాన్షియల్ లిటరసీ పై వన్‌డే వర్‌క్‌షాప్ నిర్వహించారు. కామర్స్ విభాగం, ఐక్యఏసి, అర్థశాస్త్రం విభాగం సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఇ. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తేనే భవిష్యత్తు భద్రంగా ఉంటుంది. చిన్న పొదుపులు భవిష్యత్తులో పెద్ద భరోసాగా మారతాయి అని తెలిపారు. అనంతరం రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్న డీ. అవినీష్, జియోజిట్ ఫైనాన్స్ సర్వీసెస్ బ్రాంచ్ హెడ్, మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో మ్యూచువల్ ఫండ్స్ వంటి పెట్టుబడి మార్గాలు ఆర్థిక స్థిరత్వానికి దోహదం చేస్తాయి. ఎస్ఐపి ల ద్వారా పెట్టుబడులు చేస్తే సగటున 12 శాతం వరకు లాభాలు అందుకోవచ్చు. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ దిశగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది అని వివరించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై. చంద్రకాంత్, ఐక్యఏసి కన్వీనర్ డాక్టర్ వి. శంకరయ్య, కామర్స్ విభాగం కన్వీనర్ శివకుమార్, అర్థశాస్త్ర విభాగం కన్వీనర్ కృష్ణ ప్రసాద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రభాకర్, డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ గోదావరి, శశిధర్, చంద్రకాంత్, సంతోష్, రాణి, మొయిన్, సంగీత, కీర్తి స్వప్న, మైమూద్, దశరథ్, కిరణ్ కుమార్ తదితరులు, అలాగే అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

సబ్దల్పూర్‌లో శ్రీ వీర హనుమాన్ మందిరానికి శ్రీకారం

చట్టం / ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి మండలం సబ్దల్పూర్ గ్రామంలో శ్రీ వీర హనుమాన్ స్వామి ఆలయం నిర్మాణానికి శుభారంభం లభించింది. శుక్రవారం గ్రామంలో భక్తి శ్రద్ధల నడుమ భూమి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. స్థానిక భక్తులు, గ్రామ పెద్దలు, యువతతో పాటు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ వీర హనుమాన్ టెంపుల్ ట్రస్ట్ అధ్యక్షుడు చింతల వెంకట రాములు మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆశీస్సులతో, భక్తుల సహకారంతో ఈ ఆలయం నిర్మాణం చేపట్టడం పట్ల సంతోషంగా ఉంది. ఇది గ్రామ ఆధ్యాత్మిక కేంద్రంగా మారి ప్రతి ఒక్కరికి భక్తి, శాంతి, సౌభాగ్యాన్ని ప్రసాదిస్తుంది అని అన్నారు. ట్రస్ట్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ హనుమాన్ స్వామి ఆలయం నిర్మాణం గ్రామ ప్రజల దీర్ఘకాల కల. అందరి సహకారంతో త్వరలోనే ఆలయం పూర్తవుతుంది. భవిష్యత్తులో పెద్దగా హనుమాన్ జయంతి వేడుకలను ఇక్కడే నిర్వహించేలా ప్రయత్నాలు చేస్తాం అని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొని భూమి పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వేద మంత్రోచ్చారణల మధ్య భక్తి వాతావరణం అలుముకుంది.

అంబా భవాని మాతకు ప్రత్యేక పూజలు

చట్టం, షాద్ నగర్ ప్రతినిధి: – షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని ఎలికట్ట గ్రామంలోని ప్రసిద్ధ అంబా భవాని మాత దేవాలయంలో ప్రతి శుక్రవారం జరిగే ప్రత్యేక అభిషేక కార్యక్రమం భక్తులకు అమృత స్వరూపంగా మారింది. ఈ ఆనవాళ్లలో భాగంగా, దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ముత్యాలరాజు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు అమ్మవారికి పంచామృతాలు, గంగాజలం, కొబ్బరి నీరు, పాలు, తేనెతో అభిషేకం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ అభిషేకం సమయంలో దేవాలయం అమ్మవారి నినాదాలతో ఆ ప్రాంతం భక్తి వాతావరణంతో నిండిపోయింది. కమిటీ సభ్యులు బోయినపల్లి ఆంజనేయులు గౌడ్, అమృత సతయ్య తదితరులు ముందువరుసలో నిలబడి, అమ్మవారి కోసం రుద్రాభిషేక మంత్రాలు జపిస్తూ పూజలకు అందరూ సహకరించారు. గ్రామాంచలంలోని భక్తులు అధిక సంఖ్యలో హాజరై, అమ్మవారి దర్శనం చేసుకుని, మనసులో ఆకాంక్షలు చెప్పుకున్నారు. ముత్యాలరాజు మాట్లాడుతూ... ప్రతి శుక్రవారం ఈ అభిషేకం గ్రామస్థులకు మానసిక శాంతి, శారీరక ఆరోగ్యాన్ని ప్రసాదిస్తుంది. దేవాలయ అభివృద్ధికి కమిటీ ప్రతి కార్యక్రమానికి స్పందిస్తుంది. భక్తుల సహకారంతో ఈ ఆలయాన్ని మరింత గొప్పగా మార్చుకుంటామని తెలిపారు. బోయినపల్లి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ...అంబా భవాని మాత భక్త శక్తి వరద. ఈ పూజలు మన గ్రామాన్ని ఐక్యత, శాంతితో కూడినదిగా మారుస్తాయిని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్థులు అమ్మవారి పాదాలకు తమ భక్తిని అర్పించుకుని, దేవాలయ చుట్టూ ఐక్యతా వాతావరణం ఏర్పడింది. రాబోయే శుక్రవారాల్లో కూడా ఇలాంటి పూజలు జరగనున్నట్లు కమిటీ తెలిపింది. ఈ అవకాశాన్ని పొందిన భక్తులు దేవాలయానికి వెళ్లి, శాంతిని పొందాలని కమిటీ పిలుపునిచ్చింది.

సి.జె. గవాయ్‌పై దాడి... దళితుల ఆత్మగౌరవంపై దాడిగా అభివర్ణించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

చట్టం మెదక్ ప్రతినిధి : దళితుల ఆత్మగౌరవం అస్తిత్వాన్ని కాపాడుకోవడం కంటే మనకు మించింది మరేమీ లేదు హావేళ్ళి ఘనపూర్ మండల కేంద్రములో చలో హైదరాబాద్ ఫ్లాకార్డ్సులో హైదరాబాద్ ఫ్లాకార్డ్స్ విడుదల చేయడం జరిగింది. నవంబర్ 1వ తేదీన జరిగు చలో హైదరాబాద్ అత్యంత సవాలుగా తీసుకుందాం. దేశంలో ఉన్న దళితులే కాదు ప్రపంచ వ్యాప్తంగా జివిస్తున్న మన దళితులందరూ గర్వపడేలా ఆధిపత్యం మరియు మను ఆధర్మం విశ్వాసాల ముసుగులో మనల్ని అన్నదొక్కాలని చూస్తున్నా శక్తులకు గుండెలదిరేలా దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన భారీ ఎత్తున జరగబోతుంది అన్నారు. మెదక్ జిల్లా ఇంఛార్జి బోజ్జ సైదులు మాదిగ ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి ఎన్నెలి సుధాకర్, అస్త్ర గల్ల బాల్ రాజు మాదిగ, లు మాట్లాడుతూ సి.జె.గవాయ్ పై జరిగిన దాడిని ఖండిస్తూ ఇలాంటి వివక్షపూరితమైన విద్వేషపురమైన దాడులు మళ్లీ పునర్వతం కావద్దని కేంద్రం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సి.జె.గావాయ్ పై దాడి రాజ్యాంగం ధర్మ న్యాయస్థానంపై దాడిగా యావత్ ప్రజాస్వామ్యం భావించుకోవాల్సిందన్నారు. సి.జె.గవాయ్ పై దాడి చేసిన రాకేష్ కిషోర్ ను వెంటనే అరెస్టు చేయాలి లేదంటే ఉద్యమాలు రాష్ట్రవ్యాప్తంగా కుదిరితంగా చేపట్టి ప్రమాదం ఏర్పడుతుందన్నారు. సి.జె. గావాయ్ పై దాడి దళితుల ఆత్మగౌరవంపై దాడి సి.జె. గావాయ్ పై దాడి ప్రజాస్వామ్య మీద దాడి సుప్రీం కోర్టు చీఫ్ జస్టీస్ బి.ఆర్. గవాయ్ మీద జరిగిన దాడి నిరసిస్తూ రేపు హైదరాబాదులో మహా నిరసన ప్రదర్శనలకు ప్రతి దళితులు భాగస్వామ్యం కావాలన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు నవంబర్ 1 న తలపెట్టిన చలో హైదరాబాద్ దళితుల ఆత్మగౌరవ ర్యాలీ విజయవంతం చేయడానికి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు కార్యకర్తలు ప్రతి గ్రామం నుండి వాహనాలతో పెద్ద ఎత్తున జన సమీకరంతో తరలి రావాలని పిలుపునివ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో మాదిగ సంజీవులు, బాబు, లక్ష్మణ్, రాములు, నరేష్, క్రాంతి, మహేందర్, జగదీష్, మహేష్, రాములు, నరేష్, క్రాంతి, మహేందర్, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి దండుల సామెల్, హవేలీ ఘనపూర్ మండల అధ్యక్షులు మాది సంజీవ్ మాదిగ, మెదక్ జిల్లా నాయకులు ఎన్నెలి సుధాకర్ మాదిగ, మరియు విహెచ్పిఎస్ మహిళా నాయకురాలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మండలాలకు అంబులెన్స్ సేవలు ప్రారంభం

▶ **ప్రతి పేదవాడికి ఉచిత వైద్యం అందించడమే లక్ష్యం.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

చట్టం, షాద్ నగర్ ప్రతినిధి: – షాద్‌నగర్ నియోజకవర్గంలోని మండలాల ప్రజలకు అత్యవసర వైద్య సౌకర్యాలు చేరేలా అంబులెన్స్ సేవలను నేటి నుండి ప్రారంభించినట్లు ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ తెలిపారు. శుక్రవారం షాద్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయా మండలాల బాధ్యులకు అంబులెన్స్‌ను అప్పగించారు. ఫరూక్‌నగర్, కొత్తూరు, కొందుర్గు, కేశంపేట, నందిగామ మండలాలకు ఒక్కో అంబులెన్స్ చొప్పున లిమ్స్ శంషాబాద్ ఆసుపత్రి సౌజన్యంతో అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఎమ్మెల్యే వివరించారు. ఇటీవల విజయదశమి పండుగ రోజున అంబులెన్స్‌ను ప్రారంభించి, నేటి నుంచి పూర్తిస్థాయిలో మండలాల ప్రజలకు సేవలందేలా చర్యలు చేపట్టామని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ...శంషాబాద్ లిమ్స్ ఆసుపత్రి యజమాని రామరాజు సహకారంతో ఈ సేవలను పేద ప్రజలకు పూర్తిగా ఉచితంగా అందించడం విశేషం. ప్రతి పేదవాడు ఈ అంబులెన్స్ సేవలను ఎటువంటి చార్జీలు లేకుండా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. తన రాజకీయ అభివృద్ధితో పాటు ప్రజా సేవలను కేంద్రబిందువుగా చేసుకుని పనిచేస్తానని శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, షాద్‌నగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, సీనియర్ నాయకులు ఆగిర్యల కృష్ణరెడ్డి, చెంది తిరుపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చల్ల శ్రీకాంత్‌రెడ్డి, జంగ నర్సింహులు, హరినాథ్ రెడ్డి, గూడ విరేష్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పి. వెంకటరాం రెడ్డి, కొత్తూరు మున్సిపల్ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ నేతలు అగ్గనూరు బస్వం, సురేష్ రెడ్డి, జాకరం చంద్రశేఖర్, యెన్నం శ్రీధర్ రెడ్డి, గిరి యాదవ్, చంద్రపాల్ రెడ్డి, కొప్పునూర్ ప్రవీణ్, త్రిప్పిశెట్టి కర్ణకర్, కొమ్ము కృష్ణ, బాధేపల్లి సిద్దార్థ, జాంగారి రవి, హైదర్ ఘోరీ, నెహ్రూ నాయక్, రాజు నాయక్, సుమన్ నాయక్, అన్వర్, అప్పరెడ్డిగూడ మల్లేష్, భాస్కర్ గౌడ్, లింగారెడ్డి గూడ అశోక్, ఖదీర్, సీతారాం, సుఖ్య నాయక్, రాందాస్ నాయక్, బసప్పా, నాగి సాయిలు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి

చట్టం ఆర్మూర్: ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం రోజు భారతీయ జనతా పార్టీ ఆర్మూర్ పట్టణ శాఖ ఆదేశానుసారం బీజేవైఎం పట్టణ అధ్యక్షులు ఉదయ గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఘనంగా నిర్వహించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ బిజెపి పట్టణాధ్యక్షుడు మందుల బాలు, నూతల శ్రీనివాస్ రెడ్డి, బిజెపి జిల్లా నాయకులు పోల్కం వేణు, జెస్సు అనిల్, బాశెట్టి రాజ్ కుమార్, కలిగోట ప్రశాంత్, కిరణ్, వంశీ, సృజన్, పెద్దల భరత్, బండి రాము, గోపి, బిజెపి నాయకులు, యువ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగు కోసం ఐదేళ్లు కష్టపడితే జీవితాంతం లాభాలే : అదనపు కలెక్టర్ నగేష్

చట్టం మెదక్ ప్రతినిధి : ఆయిల్ పామ్ సాగు ఒక కల్పవృక్షం లాంటిదని జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ అన్నారు. ఐదేళ్లు శ్రద్ధగా ఆయిల్ ఫామ్ మొక్కలను పెంచితే జీవితాంతం రైతులకు నిరంతర ఆదాయం వచ్చే పంట ఆయిల్ ఫామ్ పంట అని అన్నారు. శుక్రవారం హవేలీఘనాపూర్ మండలంలోని రైతు వేదిక వద్ద ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ లు సంయుక్తంగా జిల్లాలోని సహకార సంఘాల సీఈవోలు, రైతులకు ఆయిల్ ఫామ్ పంట సాగు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయిల్ ఫామ్ సాగు చేసేందుకు రైతులకు ప్రత్యేక ప్రోత్సాహకాలను అందిస్తున్నాయి అన్నారు. ఒకసారి ఆయిల్ ఫామ్ పంట దిగుబడి రావడం ప్రారంభమైతే 25-30 సంవత్సరాలపాటు వరుసగా ఆదాయం వస్తుంది అన్నారు. ఆయిల్ ఫామ్ సాగు వల్ల రైతులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి అన్నారు. తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో ఆయిల్ ఫాం సాగును చేపట్టవచ్చు అన్నారు.

మహిళల, బాలికల భద్రతకు షీ టీమ్స్

▶ **అవగాహనతో పాటు చట్టపరమైన చర్యలు కూడా**

చట్టం, మెదక్ ప్రతినిధి : మెదక్ జిల్లా షీటీమ్స్ అక్టోబర్ నెలలో మహిళల, బాలికల భద్రతకు సంబంధించి పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాయి. జిల్లా వ్యాప్తంగా ఈవ్ టీజింగ్ ఘటనలపై కఠినంగా వ్యవహరిస్తూ ఇప్పటి వరకు 07 ఎఫ్ఐఆర్‌లు, 13 ఈపెట్టి కేసులు నమోదు చేశారు. అలాగే తూప్రాన్ సబ్‌డివిజన్‌లో 52 మంది, మెదక్ సబ్‌డివిజన్‌లో 36 మంది — మొత్తం 88 మందిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని కౌన్సెలింగ్ నిర్వహించారు. షీ టీమ్స్ బృందాలు 69 అవగాహన కార్యక్రమాలను ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలల్లో నిర్వహించాయి. అదనపు పోలీస్ అధికారి మహేందర్ మాట్లాడుతూ, ఎవరికైనా రోడ్డుపై వేధింపులు, అవహేళన, వెంబడింపు వంటి ఘటనలు ఎదురైతే వెంటనే 100 నంబర్ లేదా షీ టీమ్ వాట్సాప్ నంబర్ 8712657963 కు ఫోన్ చేయాలని సూచించారు. ఫిర్యాదులు అందిన వెంటనే పోలీసులు ఆ ప్రదేశానికి చేరుకుంటారని, ఫిర్యాదు దారుల పేర్లు, నంబర్లు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. అలాగే చదువుకునే విద్యార్థినులు 18 సంవత్సరాలు నిండకముందే వివాహం జరుగుతుందనే సమాచారం తెలిసినచో 1098 నంబర్‌కు తెలియజేయాలని, ఇటీవల మెదక్ జిల్లాలో ప్రారంభించిన యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ కు మనుషుల అక్రమ రవాణా వంటి ఘటనలపై సమాచారం అందించాలని సూచించారు. మహిళలు, బాలికలు మౌనం వీడి నిర్భయంగా ముందుకు రావాలని, తమపై జరిగే వేధింపుల గురించి నిస్సంకోచంగా పోలీసులకు తెలపాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ షీ టీమ్ బృందాలు తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో పని చేస్తూ, ఎఎస్ఐ వెంకటయ్య, హెడ్ కానిస్టేబుల్ శంకర్, కానిస్టేబుళ్లు ప్రమీల, విజయ్, స్వరూప, గంగామణి తదితర సిబ్బంది తమ తమ డివిజన్ల వారీగా విధులు నిర్వర్తిస్తున్నారు.

మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పరామర్శించిన కొండల్ రావు

చట్టం మెదక్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి సిద్దిపేట నియోజకవర్గం శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొండల్ రావు, బీజేపీ మెదక్ జిల్లా కార్యదర్శి అశోక్ సాదుల దివంగత సత్యనారాయణ రావు నివాళులు అర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం తన్నీరు హరీష్ రావు పరామర్శించి సంతాపం తెలియజేశారు. అనంతరం కొండల్ రావు, అశోక్ సాదుల మాట్లాడుతూ దివంగత సత్యనారాయణ రావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 2కే రన్ ఎస్ఐ రాఘవేంద్ర

చట్టం నసురుల్లాబాద్: కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ ఎస్సై రాఘవేంద్ర ఆధ్వర్యంలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ఏకతా దివస్ సందర్భంగా శుక్రవారం ఉదయం 2 కిలోమీటర్ల ఐక్యత రన్ ఘనంగా నిర్వహించారు. నసురుల్లాబాద్ మండల కేంద్రం నుండి లింగంపల్లి తండా వరకు నిర్వహించిన ఈ రన్‌లో నసురుల్లాబాద్ ఎస్సై రాఘవేంద్ర ముందుండి పాల్గొని యువతలో దేశభక్తి, ఐక్యతా స్ఫూర్తిని నింపారు. ఈ సందర్భంగా ఎస్సై రాఘవేంద్ర మాట్లాడుతూ. సర్దార్ వల్లభభాయ్ పటేల్ భారత ఐక్యతకు ప్రతీక అని, ఆయన చూపిన మార్గంలో నడిస్తేనే దేశ సమగ్రత నిలుస్తుందన్నారు. యువత దేశ భవిష్యత్తు అని, ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యమని పిలుపునిచ్చారు. ఈ రన్‌లో గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, నసురుల్లాబాద్ పోలీస్ సిబ్బంది కలిపి సుమారు వందమంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా పదవి విరమణ మహోత్సవం

చట్టం ఆర్మూర్: ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం రోజు ఆర్మూర్ తహసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న షేక్ షబ్బీర్ ఘనంగా పదవి విరమణ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాలవియా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విశిష్టాధితులుగా ఆర్మూర్ తహసిల్దార్ సత్యనారాయణ, ఏసిపి వెంకటేశ్వర రెడ్డి, సీఐ పీ సత్యనారాయణ గౌడ్, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవా దృక్పథం సేవాస్ఫూర్తి మానవతా భావం కలిగిన నీ వ్యక్తిత్వం అందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు సమాజానికి మీరు అందించిన సేవ కృషి మార్గదర్శనం అందరికీ గర్వకారణం అన్నారు. పదవి విరమణ అనంతరం శేష జీవితం ఆనందమయంగా సుఖమయంగా కొనసాగాలని కోరారు. మీరు చేసిన విశేష సేవలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆయనను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సుజాత, ఆయన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు, సబ్ కలెక్టర్ ఆఫీసు కార్యలయ సిబ్బంది, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, వన్న

ధర్పల్లిలో పోలీసుల ఆధ్వర్యంలో యూనిటీ రన్ విజయవంతం

చట్టం ధర్పల్లి; జాతీయ నాయకుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతిని పురస్కరించుకుని, ఏక్తా దివస్ సందర్భంగా శుక్రవారం ధర్పల్లి మండల కేంద్రంలో పోలీసులు ఉదయం 8 గంటలకు నిర్వహించిన యూనిటీ రన్ విజయవంతమైంది. పార్టీలకతీతంగా యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు. భారతీయులమంతా ఒకటే నంటూ నినాదం చేస్తూ రన్ను కొనసాగించారు. స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నుంచి, గాంధీజీ చౌక్ వరకు ఈ రన్ కొనసాగింది. ఈ కార్యక్రమంలో సిఐ. బిక్షపతి ఎస్ఐ ఎం .కళ్యాణి పోలీసు సిబ్బంది గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 30వేలు నష్టపరిహారం ఇవ్వాలి

బి కే యం యు జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు

చట్టం భూపాలపల్లి ప్రతినిధి : ఇటీవల భారీ తుఫాన్ తో లక్షలాది ఎకరాలలో పంటల నష్టం జరిగి రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారని వారిని ఆదుకునేందుకు ఎకరానికి 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని తడిసిన ధాన్యాన్ని మొత్తంగా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కనీ వినీ ఎరుగని రీతిలో మొంథా తుఫాన్ సృష్టించిన బీభత్సంతో ఇండ్లు నేలమట్టమైనాయని సర్వస్వం కోల్పోయిన పేదల బ్రతుకులు అగమ్య గోచరంగా తయారైనాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లు దెబ్బతిన్నాయని వివిధ డిపార్ట్మెంట్లకు వేలాది కోట్ల రూపాయల నష్టం జరిగిందన్నారు. పరదలలో చిక్కుకొని ప్రమాదవశాత్తు ఎందరో తమ ప్రాణాలు కోల్పోయారని, ఆవులు గేదెలు ఎడ్లు మొదలైన పశువులు మేకలు గొర్రెలు అనేకం చనిపోయాయన్నారు. ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన తుఫాన్ భారీ వర్షాలు వరదల వలన జరిగిన అన్ని రకాల నష్టాల వివరాలను క్షేత్రస్థాయిలో సేకరించి నష్ట పోయిన, ఇబ్బందుల పాలైన వారిని అన్ని విధాల ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఇండ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేయాలని, తాత్కాలిక సహాయంగా రూ.20 వేలు, 50 కిలోల బియ్యం, బెడ్ షీట్స్ , చెద్దర్లు, బట్టలు ఇవ్వాలని, ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రూ.25 లక్షలు ఎక్స్ గ్రేషియో ఇవ్వాలని, పశువులు గొర్రెలు చనిపోయిన కుటుంబాలకు తగిన విధంగా నష్టపరిహారం చెల్లించాలని వెంకట్రాములు డిమాండ్ చేశారు.

సర్దార్ సేవలు మరువలేనివి... ఎస్పీ రాజేష్ చంద్ర

చట్టం ప్రతినిధి కామారెడ్డి ; దేశ సమగ్రతను కాపాడే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. భారత ఐక్యతకు ప్రతీకగా నిలిచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ ఐక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని 2కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డీఎస్పీ కార్యాలయం వద్ద ఎస్పీ రాజేష్ చంద్ర పచ్చజెండా ఊపి ప్రారంభించారు. అక్కడి నుంచి ప్రారంభమైన 2కే రన్ జీవధాన్ స్కూల్ సమీపంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వరకు కొనసాగింది. అక్కడ సర్దార్ పటేల్ విగ్రహానికి ఎస్పీ రాజేష్ చంద్ర పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశాన్ని ఏక తాటిపైకి తెచ్చి ఐక్యతకు ప్రతీకగా నిలిచిన మహానుభావుడన్నారు. ఆయన స్ఫూర్తితో అందరూ సమాజంలో ఐక్యత, సామరస్యం నెలకొల్పాలన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, కామారెడ్డి పట్టణ సీఐ నరహరి, ఆర్మే సంస్థల సిఈ ఓ జయపాల్ రెడ్డి ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు

కలెక్టర్ సమీక్ష....

చట్టం ప్రతినిధి కామారెడ్డి ; కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, శాసన సభ్యులు వెంకట రమణ రెడ్డి సమక్షంలో శుక్రవారం కలెక్టర్ ఛాంబర్లో సంబంధిత శాఖల జిల్లా అధికారులతో అభివృద్ధి పనులపై చర్చించారు. అటవీ, విద్యా, వైద్యం, మున్సిపాలిటీ, డి.ఆర్.డి.ఓ., ఎక్సైజ్, ఈ.పి.ఆర్. వంటి వివిధ శాఖల ప్రగతి, అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు విక్టర్, చందర్ కూడా పాల్గొన్నారు.

ఎస్ జి ఎఫ్ పెద్దపెల్లి జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలు

చట్టం రామగుండం : నవంబర్ మూడో తేదీన 69వ ఎస్ జి ఎఫ్ పెద్దపెల్లి జిల్లా స్థాయి అండర్ 14, అండర్ 17 బాల బాలికల బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలు గోదావరిఖని ఆర్ సి ఓ ఏ సింగరేణి క్లబ్ లో నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ కనుకుంట్ల లక్ష్మణ్ తెలిపారు. ఈ క్రీడలో పాల్గొనే క్రీడాకారులు తమ అర్హత పత్రాలతో ఉదయం 9 గంటలకు రిపోర్ట్ చేయాలని తెలియజేశారు.

క్రీడా రంగం నుంచి ప్రజాసేవకు అజహరుద్దీన్ స్ఫూర్తి: ఎమ్మెల్యే మదన్ మోహన్

చట్టం/ ఎల్లారెడ్డి : తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ప్రముఖ క్రికెటర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మొహమ్మద్ అజహరుద్దీన్ కు స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. శుక్రవారం రాజ్ భవన్‌లో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే మదన్ మోహన్ హాజరై అజహరుద్దీన్ ని కలసి పూలమాల అర్పించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ అజహరుద్దీన్ క్రీడా రంగంలోనే కాదు, ప్రజాసేవలోనూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన మంత్రిగా బాధ్యతలు స్వీకరించడం రాష్ట్రానికి మేలుచేసే నిర్ణయం. యువతకు స్ఫూర్తిగా, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తోడ్పడే నాయకుడు అని అన్నారు. అజహరుద్దీన్ మంత్రిగా నియమించబడినందుకు కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు.

అమరులను ఆదర్శంగా తీసుకోవాలి

అదనపు ఎస్పీ నర్సింహారెడ్డి

చట్టం ప్రతినిధి కామారెడ్డి ; పోలీస్ అమరుల త్యాగాలు మరువలేనివని జిల్లా అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డి అన్నారు. పోలీస్ అమరవీరుల స్మారక వారోత్సవాల సందర్భంగా శుక్రవారం సాయంత్రం పట్టణంలోని కొత్త బస్టాండ్ నుంచి డీఎస్పీ కార్యాలయం వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. జిల్లా అదనపు ఎస్పీ నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను అర్పించిన పోలీస్ అమరవీరులు ఎల్లప్పుడూ ప్రేరణ అని, వారి త్యాగాలను స్మరించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ సీఐ నరహరి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు సంతోష్, నవీన్ కుమార్, కృష్ణ, ఆర్యభట్ట కళాశాల చైర్మన్ గురువేందర్ రెడ్డి , ట్రాఫిక్ ఎస్ఐ మహేష్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి

విద్యాశాఖ సెక్రటరీ యోగిత రానా



చట్టం, నిర్మల్ ప్రతినిధి : ప్రభుత్వ విద్యాసంస్థల్లో పిల్లలకు మెరుగైన విద్యను అందించాలని విద్యాశాఖ సెక్రటరీ యోగితా రానా అన్నారు. శుక్రవారం రాత్రి విద్యాశాఖ సెక్రటరీ యోగితా రానా, అన్ని జిల్లాల కలెక్టర్లతో విద్యాశాఖకు సంబంధించిన పలు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ మెరుగైన విద్యను అందించాలని తెలిపారు. ప్రతీ రోజు పాఠశాలలు, జూనియర్ కళాశాలల విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు శాతం సంపూర్ణంగా ఉండేలా చూడాలన్నారు. ఫేస్ రికగ్నైజింగ్ హాజరు అన్ని పాఠశాలల్లో అమలు కావాలన్నారు. కలెక్టర్లు ఎప్పటికప్పుడు ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేస్తూ, విద్యార్థులకు అందుతున్న విద్య, సౌకర్యాలు పర్యవేక్షించాలని అన్నారు. అన్ని అవసరమైన పాఠశాలల్లో ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధుల ద్వారా మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. జీరో ఎన్రోల్మెంట్ పాఠశాలలపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. విద్యార్థులందరికీ ప్రతీ రోజూ మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలని చెప్పారు. కలెక్టర్లు పాఠశాలలు తనిఖీ చేసినప్పుడు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించాలని పేర్కొన్నారు. అన్ని బడుల్లో మధ్యాహ్న భోజనం పండేందుకు కేవలం ఎల్పీజీ గ్యాస్ ను మాత్రమే వాడాలన్నారు. కిచెన్ షెడ్ లు ఉండాలన్నారు. విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ, అనారోగ్య సమస్యలు అధిగమించాలని వివరించారు. ఎప్పటికప్పుడు విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తూ, వారి సామర్థ్యాలను పరీక్షించాలన్నారు. విద్యలో వెనుకబడిన పిల్లలను గుర్తించి, వారి ఎదుగుదలకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియేట్ ఫలితాలపై సమీక్షించారు. అన్ని జిల్లాలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని వివరించారు. ప్రతీ పాఠశాలలో రీడింగ్ రూములను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. యూడైస్ వివరాలను సమీక్షించారు. పాఠశాలల్లో విద్యార్థుల రక్షణకు పకడ్బంది చర్యలు చేపట్టాలని వివరించారు. పాఠశాలల్లో చదివే విద్యార్థులందరికీ ఆధార్ కార్డులు కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని వివరించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం భవిత కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులందరికీ మెరుగైన విద్యను అందించేందుకు అధికారులు నిరంతరం కృషి చేయాలని అన్నారు. ప్రతీ ఒక్క అంశాన్ని నివేదికల రూపంలో ఎప్పటికప్పుడు అందజేస్తూ ఉండాలని అన్నారు. అధికారులు ప్రతీ రోజూ విద్యాశాఖపై సమీక్షిస్తూ ఉండాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఈఓ భోజన్న, డిఐఈఓ పరుశురాం, విద్యాశాఖ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏ .ఐ. టి .యు .సి. ఆవిర్భావ దినోత్సవం

చట్టం రామగుండం : ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్. ఏ .ఐ. టి .యు .సి. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కృషి భవన్. జిఎం ఆఫీస్. ఆర్ జి టు ఏరియాలో మైన్ అండ్ డిపార్ట్మెంట్ లలో ఆర్జీ టు నాయకత్వం పాల్గొన్నారు. 105 సంవత్సరాలు పూర్తి చేసుకుని 106. వ సంవత్సరంలో అడుగిడుతున్న సందర్భంగా జెండాలు ఎగురవేసి ఆవిర్భావ దినోత్సవాలు జరుపుకోవడం జరిగినది . భారతదేశంలో మొట్టమొదటి సంఘం ఏఐటియుసి . అక్టోబర్ 31.19.20. నాడు బొంబాయి మహానగరంలో లాలాలజపతిరాయ్, జవహర్లాల్ నెహ్రూ, బాల గంగాధర్ తిలక్, నేతాజీ సుభాష్ చంద్రబోస్, వి.వి గిరి, ఇంద్రజిత్ గుప్త, పార్వతి కృష్ణన్, ఏ.బీ .బర్ధన్, ముద్దం మోహినుద్దీన్, రాజ్ బహదూర్ గౌర్, కే.ఎల్ .మహేంద్ర లాంటి మహా పోరాట యోధులు స్థాపించిన సంఘం ఏఐటియుసి అని కొనియాడారు. ఈరోజు అలాంటి సంఘంలో కోకోల్లలుగా శాకోపశాఖలుగా యూనియన్ ఆవిర్భవించినది. హమాలీ కార్మిక. సంఘం, రైతుకూలీ సంఘం, బీడీ కార్మిక సంఘం, ఎలక్ట్రికల్ సంఘం, ఆర్టీసీ సంఘం, మెడికల్ సంఘం, ఇలా కోకోల్ల లుగా సంఘాలు ఏర్పాటు చేసిన ఘనత ఏఐటియుసి నాయకత్వానికి ఉందని, స్వతంత్రాని కంటే ముందే యూనియన్ ఆవిర్భవించిందని తెలియజేసినారు. కార్మిక సమస్యలు పరిష్కరించాలంటే కార్మిక సంఘం ఉండాలని ఆ రోజుల్లోనే నిర్ణయం చేసి ఏఐటియుసిని స్థాపించడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ఎల్ ప్రకాష్, సెంట్రల్ కార్యదర్శి కందుకూరు రాజరత్నం బ్రాంచ్ కార్యదర్శి జిగురు రవీందర్, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ భాస్కర అన్నారావు, బ్రాంచ్ అసిస్టెంట్ కార్యదర్శి బుడి పూడి సామ్సన్, గంధం సాంబశివరావు, ఆవుల రవికుమార్, బుర్ర తిరుపతి, ఫిట్ కార్యదర్శులు బొంత రాజు, తాళ్లపల్లి నారాయణ, మూటపల్కల మహేందర్, చిట్టం పల్లి మహేందర్, కుమారస్వామి, సేఫ్టీ కమిటీ, మైన్ కమిటీ, సభ్యులందరూ పాల్గొని ఆవిర్భావ దినోత్సవం జయప్రదం చేయడం జరిగింది.

ఇందిర మహిళ మైనారిటీ యోజన పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

చట్టం, నిర్మల్ ప్రతినిధి : ఇందిరా మహిళా మైనారిటీ యోజన పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఇందిరా మహిళ మైనార్టీ యోజన పథకానికి సంబంధించి అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరా మహిళా మైనారిటీ యోజన పథకానికి సంబంధించి జిల్లా వ్యాప్తంగా వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన లబ్ధిదారులను ఈ పథకం కింద ఎంపిక చేయాలని సూచించారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని తెలిపారు. ఇందిరా మహిళా మైనారిటీ యోజన పథకం అమలు ద్వారా మైనారిటీ వర్గాల మహిళలకు ఆర్థిక సహాయాన్ని అందించి, మహిళల అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. అలాగే పెంబి మండలంలో ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమం కింద ప్రస్తుతం జరుగుతున్న కార్యక్రమాల గురించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మావోల వద్ద 400 కేజీల బంగారం?

(మొదటిపేజీ తరువాయి)

మావోయిస్టులు తమకు అందిన డబ్బును రెండు రకాలుగా మార్చినట్లు ఎన్ఐఏ అధికారులు గుర్తించారు. ప్రధానంగా పార్టీ సానుభూతిపరులు, వారి కుటుంబ సభ్యులు, బంధువుల పేరటి బ్యాంక్ అకౌంట్స్ తెరిచి వాటిల్లో డిపాజిట్ చేయడంతో పాటు.. కొందరి పేరు మీద కంపెనీలు.. మరి కొన్ని సార్లు డొల్ల కంపెనీలు ఏర్పాటు చేసి కోట్ల రూపాయలు జమ చేశారని తెలుస్తోంది. మిగిలిన నగదును బంగారం రూపంలోకి మార్చేశారని అధికారులు భావిస్తున్నారు.

ప్రస్తుతం మావోయిస్టు పార్టీ దగ్గర.. దాదాపు రూ.400 కోట్ల నిధులు ఉంటాయని నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి. అలానే 400 కేజీల బంగారం నిల్వలు కూడా ఉండొచ్చని నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. ఆ బంగారం అంతా అడవుల్లోని దంపుల్లో ఉందా.. లేదంటే బయట ఎక్కడైనా దాచారా అనే అంశంపై కేంద్ర, రాష్ట్ర నిఘా వర్గాలు దృష్టి సారించాయి. ఇప్పటికే ఈడీ అధికారులు పలు రాష్ట్రాల్లో పలువురిని అదుపులోకి తీసుకుని విచారించగా.. వారితో పాటు వారి కుటుంబ సభ్యుల ఖాతాలో భారీ ఎత్తున నగదు డిపాజిట్ చేసినట్లు గుర్తించారు. అలానే లొంగిపోతున్న మావోయిస్టుల తమ దగ్గర ఉన్న ఆయుధాల గురించే కాక నగదు గురించి కూడా లెక్కలు చెప్పాకే బయటకు వస్తున్నారని తెలుస్తోంది.

దేశ ఐక్యత సమగ్రత కోసమే రన్ ఫర్ యూనిటీ సీఐ.నవీన్ ఎస్ ఐ రమేష్

చట్టం, దేవరకొండ: దేశ ఐక్యత సమగ్రత కోసమే రన్ ఫర్ యూనిటీ సీఐ.నవీన్ కుమార్ , ఎస్ ఐ అజ్మీరా రమేష్ కొండమల్లెపల్లి పట్టణం లో అంబేద్కర్ చౌరస్తా నుండి జాతీయ రహదారి 167 కొండల పహాడ్ వైపుగా రన్ ఫర్ యూనిటీ స్వేచ్ఛ కోసం పోరాడిన సర్దార్ వల్లభాయ్ పటేల్ గౌరవార్థం ఆయన జయంతిని జాతీయ ఐక్యత దినోత్సవం జరుపుకుంటున్నామని కొండమల్లెపల్లి సీఐ.నవీన్ కుమార్ ఎస్ఐ అజ్మీరా రమేష్ . శుక్రవారం, కొండమల్లెపల్లి జెడ్పీ హెచ్ పాఠశాల విద్యార్థులు యువకులు చే పట్టణ లో అంబేద్కర్ చౌరస్తా నుండి కొండల పహాడ్ వరకు రన్ ఫర్ యూనిటీ బారీ ర్యాలీని ,సి ఐ నవీన్ కుమార్ లు 2 కే రన్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత దేశ సమగ్రతకు స్వతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించారు. ఐక్యతను కాపాడుతూ ఆయన ఆశయాల దిశగా మనమందరం కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో , పాఠశాల ఎం ఇ ఓ నాగేశ్వర్ రావు పోలీస్ సిబ్బంది, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ ఐక్యతా రన్ లో పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయానికి కదం తొక్కిన సంఘ స్వామి యాదవ్

చట్టం, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : వేములవాడ శాసనసభ్యుడు మరియు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సంఘ స్వామి యాదవ్ ముందుకు వచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం నుండి భారీ స్థాయిలో కార్యకర్తలను సమీకరించి, హైదరాబాదులో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ప్రజల మధ్యకి వెళ్లి, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం వంటి పేదల సంక్షేమానికి దోహదపడిన పథకాలు, నేటికీ కాంగ్రెస్ ఆలోచనల స్ఫూర్తిగా కొనసాగుతున్నాయని వివరిస్తున్నారు. అలాగే, సబంధ వర్గాల ప్రజలకు మేలు చేయాలన్న సంకల్పంతో కాంగ్రెస్ చేపట్టిన చర్యలను ప్రజలకు వివరించి, పేద ప్రజల ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్న విషయాన్ని తెలియజేస్తున్నారు. సంఘ స్వామి యాదవ్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ప్రచారం ప్రజల్లో మంచి స్పందనను రాబడుతోంది. ప్రజల మన్ననలు పొందుతూ, పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఆయన బృందం దూసుకుపోతోంది.

ఎన్ఎస్ఎస్ ఒకటి నుండి 7 యూనిట్ల ఆధ్వర్యంలో రాష్ట్రీయ ఏక్తా దివస్

చట్టం సిద్దిపేట ప్రతినిధి : ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిద్దిపేట అటానమస్ కళాశాల లో జాతీయ సేవ పథకము ఎన్ఎస్ఎస్ ఒకటి నుండి 7 యూనిట్ల ఆధ్వర్యంలో రాష్ట్రీయ ఏక్తా దివస్ కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలను గుర్తిస్తూ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి సునీత మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలను మనం ప్రతి పనిని ఐకమత్యంతో యూనిటీగా చేస్తే ప్రతి దాంట్లో విజయాన్ని సాధిస్తామని ఆయన సేవలను కొనియాడారు. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల పిల్లల్లో మరియు వారి కుటుంబంలో వారి గ్రామంలో, సమాజానికి సమైక్యత యొక్క ప్రాముఖ్యత అవగాహన చేయవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జయ సునీత ఐపీఎస్సీ కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ మధుసూదన్ మరియు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ గోపాల సుదర్శన్ మరియు ఎన్ఎస్ఎస్ 7 యూనిట్ల ప్రోగ్రామ్ ఆఫీసర్లు జి.బాలకిషన్, డాక్టర్ ఎన్ హరిబాబు డాక్టర్ మట్టా సంపత్ కుమార్ రెడ్డి డాక్టర్ ఏ శైలజ డాక్టర్ ఏ మహేష్ కుమార్ కె.విశ్వనాథం మరియు డాక్టర్ డి పుణ్యమా మరియు ఇతర విభాగాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అందరూ పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం

చట్టం భీంగల్ : నిజామాబాద్ జిల్లా భీంగల్ పట్టణ పరిధిలోగల ప్రముఖ పుణ్యక్షేత్రమైన దక్షిణాద్రి బద్రీనాథ్ లింబాద్రి లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం కనుల విందుగా అంగరంగ వైభవంగా వేద పండితుల, చేతుల మీదుగా నిర్వహించారు. స్వామి వారితో పాటు అమ్మవారిని బంగారు ఆభరణాలతో వివిధ రకాల పువ్వులతో అలంకరించారు. అనంతరం ఆలయ పూజారి స్వామి వారికి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. కళ్యాణ మండపం అంత సన్నాయి మేళలతో సందడిగా మారింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో గోవింద నామస్మరణలతో కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించారు. ఇట్టి కార్యక్రమంలో బ్రాహ్మణ వేద పండితులు, నంబి వంశస్థులు, వివిధ గ్రామాల ప్రజలు, భీంగల్ మున్సిపల్, రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భీంగల్ పట్టణంలో ఏర్పాటు అయినా లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం

చట్టం భీంగల్ : భీమ్‌గల్ మండలంలో నూతనంగా ఇంటర్నెషనల్ లయన్స్ క్లబ్ ఏర్పాటు అయింది. 21 మంది సభ్యులతో మొదలు అయినా ఈ క్లబ్ లో ఏకగ్రీవంగా ప్రెసిడెంట్ గా పడాల పురందర్, సెక్రటరీ గా గజ్జెల చైతన్య, ట్రేషరార్ గా ఎడ్ల శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. క్లబ్ ఏర్పాటుకి సహకరించిన జిల్లా గవర్నర్ A.అమరనాథ్ రావు, రీజినల్ చెర్మన్ రాజన్న, జోనల్ చైర్మన్ పృథ్వీ రాజ్, ఎక్సటెన్షన్ చైర్మన్ P. సుధీర్ బాబు మరియు K. సూర్య నారాయణ కి క్లబ్ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. భీంగల్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ పడాల పురందర్ మాట్లాడుతూ సభ్యులు అందరూ కేవలం ఒక క్లబ్‌గా మాత్రమే కాకుండా, ఈ సమాజ సేవ అనే గొప్ప లక్ష్యం కోసం పనిచేస్తున్న ఒక కుటుంబంగా ఇక్కడ కలిసి ఉండాలి. We Serve అనే నినాదాన్ని సమాజం లో ప్రతి సభ్యుడూ ముందుకు తీసుకవేలాలి అని విన్నపించుకున్నారు. అలాగే క్లబ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. సెక్రెట్రీ గా ఎన్నికయినా గజ్జెల చైతన్య సమావేశంలో తన ఆనందన్ని వ్యక్తపరుస్తూ ఉచిత కంటి పరీక్షల శిబిరం, రక్తదాన శిబిరం, వృద్ధాశ్రమంలో సేవ,పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడం, పేద విద్యార్థులకు సహాయం లాంటి ఎన్నో కార్యకమలను భీంగల్ మండల ప్రజల శ్రేయెషు కోసం అందుబాటులో ఉంచుతానని మనస్ఫూర్తిగా కోరారు. భీంగల్ లయన్స్ క్లబ్ ద్వారా ప్రాంత ప్రజలకు సేవలను అందిస్తామని అలాగే సమాజం ఎన్నో ఇచ్చింది తిరిగి లయన్స్ క్లబ్ ధ్వారా చేయగలిగిన సేవను మనసా, వాచా, కర్మణా గా పాటించి లయన్స్ క్లబ్‌లో ట్రేషరార్ గా ఉండటం ఒక గొప్ప అవకాశం అని ఎడ్ల శేఖర్ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమం లో Dr. శ్రీకాంత్ రామావత్, పురస్తు లింబాద్రి, భూక్యా లింబాద్రి, హన్మాండ్లు, కునే జితేందర్, బర్ల గంగాసాగర